నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ రీజియన్
ఆదివారం | డిసెంబర్17,2023 | www.navatelangana.com

మంత్రి తుమ్మలను కలిసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



నవతెలంగాణ-ఆలేరుటౌను

రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మంత్రి చాంబర్లో ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందజేశారు. యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహ స్వామి లడ్డు ప్రసాదాన్ని మంత్రి అందజేశారు. మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టినందుకుగాను ఆలేరు ప్రజల పక్షాన శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్



భువనగిరి మండలం నమాత్‌పల్లి గ్రామంలో శనివారం శ్రీ పూర్ణగిరి లక్ష్మీనరసింహస్వామికి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల అనిత, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కానుగు బాలరాజు గౌడ్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆలేరు ప్రజల ఆకాంక్షలు కాంగ్రెస్ పార్టీ నెరవేరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ గడ్డమీది శ్రీనివాస్ గౌడ్, ఆలేరు ఎంపీపీ అశోక్, మాజీ ఉప సర్పంచ్ వట్టిపల్లి శ్రీనివాస్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కిక్కుకు.. బ్రేక్.?

ఊరూరా మద్యం షాపుల జోరు.. కిరాణా షాపులతో పోటీ పడి నడుస్తున్న బెల్టు షాపులు.. 24 గంటలు మద్యంబాబులకు అందు బాటులో లిక్కర్.. ఎలాంటి అడ్డంకులు లేకుండా సాగిన బెల్టు వ్యాపారం.. మంచినీళ్లు దొరకని ఊర్లు ఉన్నా, మద్యం దొరకని గ్రామమైతే లేదంటూ సెటైర్లు.. కూలీనా లి చేసి సంపాదించిందంతా ఆ షాపులకే పోతుందని మహిళల ఆవేదన.. ఇప్పుడిక ఈ పరిస్థితులు మారను న్నాయి. ప్రస్తుతం కొలువుదీరిన కొత్త ప్రభుత్వం ఈ లెక్కలను మార్చేందుకు సిద్ధమైంది. ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డి బెల్టుషాపుల రద్దుపై ప్రత్యేక దృష్టి పెట్టగా అందు కు అనుగుణంగా ఎక్సైజ్ అధికారులు సన్నద్ధమవుతున్నారు. బెల్టుషాపులపై కొరఢా ఝులిపించేందుకు ఇప్పటికే అధికారులు సిద్ధం అయ్యారు. ప్రభుత్వం నుంచి గైడ్‌లై న్స్ రాగానే తమ కార్యాచరణ మొదలు పెట్టబోతున్నారు.

- ఇక 'బెల్టు' తీసుడే..
- కిరాణా షాపులతో పోటీ పడి నడుస్తున్న బెల్టు షాపులు..
- మద్యం దుకాణాలపై ఎక్సైజ్ శాఖ ఫోకస్
- బెల్టు షాపులను నియంత్రించేందుకు సన్నద్ధం
- ప్రభుత్వం నుంచి గైడ్‌లైన్స్ రాగానే చర్యలకు రంగం సిద్ధం



నవతెలంగాణ- నల్గొండ టౌన్

బీఆర్ఎస్ తొమ్మిదిన్నరేండ్లపాలనలో బెల్టుషాపులపై ఎలాంటి ఆంక్షలు విధించక పోవడంతో వాటి సంఖ్య విపరీతంగా పెరిగింది. మరో వైపు ఎక్సైజ్ శాఖ ద్వారా వచ్చే ఆదాయం ప్రభుత్వానికి కీలకం కావడంతో అమ్మకాలు పెంచడంపై గత ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ క్రమంలో బెల్టుషాపులను ప్రోత్సహించిందే తప్ప వాటి కట్టడికి ఎలాంటి చర్యలు చేపట్టలేదు. దీంతో గ్రామాల్లో బెల్టుషాపులు పుట్టగొడుగుల్లా వెలిశాయి. నల్లగొండ ఉమ్మడి జిల్లాలో సుమారుగా ఒక్కో గ్రామానికి 3 నుంచి 5 బెల్టు షాపులు నడుస్తు న్నాయి. ఇక గతంలో కొన్ని గ్రామాల్లో అయితే టెండర్ తరహాలో బెల్టుషాపులను కట్టబెట్టారు. రూ.2లక్షల నుంచి రూ.5లక్షల వరకు గ్రామ పంచాయతీకి డబ్బులు కట్టి గ్రామంలో ఒకరే బెల్టుషాపు నిర్వహించేలా ఒప్పందాలు సైతం జరిగాయి. అలాంటి గ్రామాల్లో బెల్టుషాపులకు వైన్ షాపు కంటే ఎక్కువగా డిమాండ్ ఉండేది. గ్రామాల్లో మద్యం సేల్స్ ఏ స్థాయిలో ఉంటాయనే దానికి ఇది నిదర్శనం.

మండల కేంద్రాల్లో ఉండే వైన్ షాపులు బెల్టుషాపుల కు సరుకు విక్రయిస్తున్నాయి. ఒకటి కంటే ఎక్కువగా వైన్ షాపులు ఉన్న చోట సిండికేట్‌గా మారి బెల్టుషా పులకు వారి గుర్తింపుతో కూడిన స్టిక్కర్లు వేసి మరీ స్టాక్ ఇస్తుంటారు. ఇన్ని రోజులు ప్రభుత్వమే వాటి నిర్వహణకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఎక్సైజ్ అధికారులు ఏమీ చేయలేకపోయారు. ప్రస్తుతం కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు దీ ం డ ం తో బెల్టుషాపుల నిర్వాహకుల్లో కంగారు మొదలైంది. ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ బెల్టుషాపుల రద్దు అంశాన్ని పొందుపరిచింది. దీనికి తోడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఇప్పటికే గ్రామాల్లో ఒక్క బెల్టుషాపు కూడా కనిపించొద్దని ఆయన ఆదేశాలు ఇచ్చారు. దీంతో నల్లగొండ జిల్లా ఎక్సైజ్ శాఖ ఇప్పటికే బెల్టుషాపులపై ఫోకస్ పెట్టింది. గ్రామాల్లో ఎక్కడెక్కడా బెల్టుషాపులు నడిపిస్తున్నారో లెక్కలు తీస్తోంది. ఏ క్షణంలోనైనా ప్రభుత్వం నుంచి దీనిపై గైడ్‌లైన్స్ వచ్చే అవకాశం ఉండడంత ఆబ్కారీ అధికారులు అప్రమత్తమయ్యారు.

ఉమ్మడి జిల్లాలో 8వేల పైగా బెల్టుషాపులు...

ఇటీవల అసెంబ్లీ ఎన్నికలు జరిగిన విషయం విదితమే. ఎన్నికల కోడ్ అమలులోకి రాగానే నిబంధనల ప్రకారం ఎక్సైజ్ అధికారులు బెల్టుషాపులను మూసివేయించారు. ఆ సమయంలో నల్లగొండ ఉమ్మడి జిల్లాలో ఎనిమిది వేల పైచిలుకు బెల్టుషాపులు ఉన్నట్లు గుర్తించి సుమారు వేయి మందిని బైండోవర్ చేశారు. ఎన్నికల కోడ్ ముగిశాక ఉమ్మడి జిల్లాలో 334 నూతన వైన్సులు మళ్లీ తెరుచుకున్నాయి. వీటికి తోడు మరేమైనా కొత్తగా షాపులు ఏర్పా టు చేశారా?.. ఎక్కడెక్కడ ఎవరెవరు బెల్టుషాపులను నడిపిస్తున్నారు? అనే అంశాలపై ఎక్సైజ్ అధికారులు ఆరా తీస్తున్నారు. బెల్టు షాపుల రద్దుకు ప్రభుత్వం గైడ్‌లైన్స్ రాగానే 24 గంటల్లో షాపులు మూతపడేలా ఇప్పటికే కార్యాచరణ రూపొందిస్తున్నారు.

తలలు పట్టుకుంటున్న యజమానులు

ప్రభుత్వం బెల్టుషాపుల రద్దుపై దూకుడుగా ఉండడంతో వైన్ షాపు యజమానులు తలలు పట్టుకుంటున్నారు. ఎందుకంటే దాదాపు సగం సేల్స్ బెల్టుషాపుల ద్వారానే నడుస్తాయి. ఎలాంటి రిస్క్ లేకుండా పెద్ద మొత్తంలో సరుకును బెల్టుషాపులకు విక్రయించడంతో పాటు అమ్మకాలు ఆశించిన స్థాయిలో ఉండేవి. మరోవైపు వినియోగదారుడికి నేరుగా అమ్మితే ఎంఆర్‌పీకి విక్రయించాలి. అదే బెల్టుషాపు వారికి అయి తే వైన్ షాపు నిర్వాహకులు ఒక్కో క్వార్టర్ బాటిల్‌పై రూ.10 మార్జిన్‌తో విక్రయిస్తారు. బెల్టుషాపులో అదనంగా రూ.20 మార్జిన్ కలిపి ఒక్కో క్వార్టర్ బాటిల్‌కు రూ.30 ఎక్కువకు విక్రయిస్తుంటారు. జనగామ జిల్లాలో ఇటీవల కొత్తగా 47 వైన్ షాపులు ఏర్పాటయ్యాయి. ఎన్నికల కోడ్ రావడానికి నెల రోజుల ముందే అధికారులు మద్యం షాపుల టెండర్లు నిర్వహించారు. షాపు లైసెన్సులు ఈ నెల 1 నుంచే అందుబాటులోకి రాగా కొత్తగా షాపులను ముస్తాబు చేసి అమ్మకాలు ప్రారంభించారు. అయితే.. ఆకస్మికంగా ప్రభుత్వం బెల్టుషాపుల రద్దుపై నిర్ణయం తీసుకోవడంతో లిక్కర్ సేల్స్ గతం కంటే భారీగా తగ్గుతాయని వారు ఆందోళన చెందుతున్నారు. ఏదిఏమైనా ప్రభుత్వ నిర్ణయంపై మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సిబ్బంది సరిపోతారా....?

బెల్టుషాపుల రద్దు నిర్ణయం ఒక ఎత్తయితే అది అమలు చేయడం మరో ఎత్తు. బెల్టు షాపులను కట్టడి చేయాలంటే నిత్యం ఆబ్కారీ అధికారులు గ్రామాల్లో పర్యటిస్తూ పర్యవే క్షించాల్సి ఉంటుంది. ఉమ్మడి జిల్లాలో ప్రస్తుతం ఎక్సైజ్ సూపరిం టెండెంట్ తో పాటు 9మంది సీఐలు, ఎస్సైలు, 21 మంది, హెడు కానిస్టేబుళ్లు 17, కానిస్టేబుళ్లు 89 మంది ఉన్నారు. ఒక్కో నియోజ కవర్గానికి కనీసం 20 మంది సిబ్బందినైనా కేటాయిస్తే బాగుంటుందనే అభిప్రాయం ఎక్సైజ్ శాఖ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

గైడ్‌లైన్స్ రాగానే ఉక్కుపాదం..

ఎక్సైజ్ సూపరింటెండెంట్ సంతోష్ , నల్లగొండ



బెల్టుషాపుల రద్దుకు సంబంధించి విధి విధానాలపై ప్రభుత్వం నుంచి ఇంకా గైడ్‌లైన్స్ రాలేదు. ఏ క్షణానైనా మాకు ఆదేశాలు రావచ్చు. ఇప్పటికే ఎక్కడెక్కడ బెల్టుషాపులు నిర్వహిస్తున్నారో వివరాలు సేకరించాం. పలుచోట్ల అవగాహనా కార్యక్రమాలు కూడా చేపట్టాం. బెల్టుషాపుల నిర్వాహకులు మరేదైనా వ్యాపారం చూసుకుంటే మంచిది. గైడ్‌లైన్స్ రాగానే షాపులపై కఠిన చర్యలు తీసుకుంటాం.

తుర్కపల్లిలో 13వ విడత సామాజిక తనిఖీ

నవతెలంగాణ-తుర్కపల్లి

మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శనివారం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 13వ విడత సామాజిక తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్‌డీఓ నాగిరెడ్డి మాట్లాడుతూ తుర్కపల్లి మండలంలో 31 గ్రామాల్లో డిసెంబర్ 2 నుండి 15 వరకు నిర్వహించినట్లు తెలిపారు. డిసెంబర్ 1 2021 నుండి 31 మార్చ్ 2023 వరకు కాలాన్ని పరిగణలోకి తీసుకున్నట్లు తెలిపారు. ఉపాధి హామీ పనుల్లో కూలీలకు చెల్లించిన రూ.45309294, సామగ్రి ఖర్చు రూ.11256018 మొత్తం రూ.ఖర్చు56565312 ఖర్చు జరిగిందని తెలిపారు. సామాజిక తనిఖీలు మొత్తం 9863 రూపాయలను రికవరీ చేసినట్లు తెలిపారు. ఏపీవోకు 1000 రూపాయలు ఈసీ కి 25 32 టీఏలకు 5145 సీఈవోకు 744 పంచాయతీ కార్యదర్శులకు రూ.442 రికవరీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిడి శ్యామల, ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్, ఎంపీడీఓ ఉమాదేవి, ఎంపీఓ



వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ విజిలెన్స్ మేనేజర్ ఆదిత్య, అంబుడ్స్ పర్సన్ వీరమల్లు, ఎస్టియం అంజాద్, ఎస్ఆర్పీ బద్రు నాయక్, ఏపీఓ హాయ్ నర్సయ్య, ఈసీ యశోద, టీఏలు చంద్రశేఖర్, జ్యోతి, భాస్కర్ నాయక్, శిరీష, మాధవి, సిఓ లు శ్రీలత, ప్రసాద్, పంచాయతీ కార్యదర్శిలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ



నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మండల పరిషత్ కార్యాలయంలో నిన్న కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని చౌటుప్పల్ ఎంపీపీ, జెడ్పీటీసీలు తాడూరి వెంకట్ రెడ్డి, చిలుకూరి ప్రభాకర్ రెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తాడూరి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు రోజులలోనే ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలను వెంటనే అమలు చేసి ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఉప్పు భద్రయ్య, పిఎసిఎస్ ఉపాధ్యక్షులు చెన్నగోని అంజయ్యగౌడ్, తాహసిల్దార్ శివకోటి హరికృష్ణ, ఎంపీడీవో సందీప్ కుమార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ బాణాల రాంరెడ్డి ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

సత్తయ్య సేవలు మరువలేనివి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ-మునుగోడు

కొరటికల్ గ్రామంలో పేద ప్రజల పక్షాన నిరంతరం పోరాడిన బోడిష సత్తయ్య సేవలు మరువలేనివని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. శనివారం మునుగోడు మండల పరిధిలోని కోరేటికల్ గ్రామంలో బోడిష సత్తయ్య స్మారక స్తూపావిష్కరణ కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ నేడున్న సమాజంలో పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి, నీతి నిజాయితీకి పేదల పక్షన రాజీ లేని పోరాటలు చేశారని తెలిపారు. ఇప్పుడున్న పెట్టుబడిదారీ వ్యవస్థలో డబ్బులకు, మద్యానికి అమ్ముడుపోయే సమాజంలో అక్రమాలకు తావు ఇవ్వకుండా, శత్రువులకు లొంగకుండా ఎర్ర జెండానే నమ్ముకొని, దోపిడీకి, పాలక ప్రభుత్వాలవిధానాలకు వ్యతిరేకంగాప్రజలని సమీకరించిముందు నడిపించిన వ్యక్తి సత్తయ్య అనికొనియాడారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం మాట్లాడుతూ పార్టీ ఈ గ్రామంలో 90, 91 లో ప్రారంభించినాటి నుంచి నేటి వరకుప్రజా సమస్యల పరిష్కారం కోసం నికరంగా పోరాడిన వ్యక్తిసత్తయ్య అని అన్నారు. పార్టీ శాఖ కార్యదర్శిగా, మండల కమిటీ సభ్యునిగా, రైతు సంఘం నాయకునిగా, పాల సంఘం డైరెక్టర్ గా రెండు పర్యాయాలు ఎన్నికై రైతుల సమస్యల కోసం పాల సంఘంలో అక్రమాలను వెలికి తీసిన వ్యక్తి సత్తయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు కూలి సంఘం జిల్లా నాయకులు మల్లయాదయ్య , ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నాంపల్లి చంద్రమౌళి, మండల



కార్యదర్శులుఏర్పుల యాదయ్య, జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు సాగర్ల మల్లేష్, మొగుదాల వెంకటేశం, మండల సహాయ కార్యదర్శి లు వరికుప్పల ముత్యాలు, జెర్రిపోతుల ధనంజయ్య, పార్టీ మండల కమిటీ సభ్యులు యాస రాణి శ్రీను, చిట్టి మల్ల లింగయ్య, మహేందర్ సత్తయ్య కుమారుడు మహేందర్, గ్రామ నాయకులు బొడ్డుపల్లి యాదగిరి,దొండ వెంకన్నబోడిష నరసింహ, మల్లేష్,బోడిష శివ, బోడిష యాదయ్య ,సీపీఐ నాయకులు మందుల పాండు పాల్గొన్నారు.

బీజేపీ మతోన్మాద విధానాలను ఓడించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-భువనగిరిరూరల్



కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ బీజేపీ ప్రభుత్వ కార్పొరేటీకరణ,మతోన్మాద విధానాలను 2024 రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం మోత్కూరు, అడ్డగూడురు,ఆత్మకూర్ మండాలల పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ దేశ సంపదలను అమ్ముతూ దేశభక్తి గురించి చెప్తుందని విమర్శించారు. దేశానికి లాభాలు తీసుకొస్తున్న రైల్వే లైన్‌లను, ఖనిజ సంపదను, లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా , భారత్ సంచార నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) ల లాంటి అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటు పరం చేసిందని విమర్శించారు. మతోన్మాదం పెంచి పోషిస్తూ ప్రజల మధ్య అనైక్యతను సృష్టిస్తున్నదని విమర్శించారు. ఈ సమావేశంలో ఆ పార్టీజిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శులు గుండు వెంకట నర్సు, వేముల బిక్షం, కూరపాటి రాములు, బుర్రు అనిల్ లతోపాటు నాయకులు శ్రీనివాసరావు, బుగ్గయ్య, చంద్రయ్య, రామ్ రెడ్డి, నరసింహలు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లను ఆదుకోవాలి

- ఫ్రీ బస్సు ప్రయాణం రద్దు చేయాలి
- ఆటో డ్రైవర్ల నిరసన... ఆర్డీఓకు వినతి

నవతెలంగాణ -మిర్యాలగూడ



కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ఇవ్వడం వల్ల ఆటో డ్రైవర్ల జీవనం కష్టతరంగా మారిందని వెంటనే ఫ్రీ బస్సు ప్రయాణం రద్దు చేయాలని ఆటో డ్రైవర్లు శనివారం పట్టణంలో నిరసన తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని ఆటో యూనియన్ ల డ్రైవర్లు పట్టణంలోనే వారి ర్యాలీ నిర్వహించారు ఆర్డిఓ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు అనంతరం ఆర్డిఓ చెన్నయ్య కు వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఆయా ఆటో డ్రైవర్ల యూనియన్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు మహమ్మద్ నాజర్ అలీ మీర్జా మాట్లాడుతూ ఉచిత బస్సు ప్రయాణం ఇవ్వడం వల్ల ఆటో రంగంలో ఆధారపడిన 15 లక్షల మంది కార్మికులు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఆర్టీసీ బస్సు ఫ్రీ వల్ల నష్టపోయినటువంటి ట్రాన్స్‌పోర్ట్ రంగ కార్మికులకు జీవన భృతి కింద నెలకు రూ.15000ఇవ్వాలని, ఎన్నికల సందర్భంగా కార్మికులకు ఇస్తామన్నటువంటి హామీలన్నీ అమలు చేయాలని, ట్రాన్స్‌పోర్టురంగ కార్మికుల సంక్షేమ సంఘం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎఈ కార్యక్రమంలో అధ్యక్షులు షేక్ సలీం జహంగీర్ అలీ రాములు, సుందర్, ఇస్మాయిల్, శ్రీను, మట్టయ్య, సోమయ్య, మీరా అజీముద్దీన్ హనుమయ్య మహేష్ శ్రీను మౌలాలి షేక్ సయ్యద్ వెంకటేష్ అమీర్, తదితరులు పాల్గొన్నారు.



మంత్రి శ్రీధర్ బాబును కలిసిన చెరుపల్లి, కుడుదుల

నవతెలంగాణ-ఆలేరుటౌన్

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో తెలంగాణ ఐటి పరిశ్రమలు, అసెంబ్లీ వ్యవహారల మంత్రి దుద్దిల్లా శ్రీధర్ బాబును సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ శాసనమండలి సభ్యులు చెరుపల్లి సీతారాములు, ఆలేరు మాజీ ఎమ్మెల్యే కుడుదుల నగేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టినందుకుగాను శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డాక్టర్ రవీందర్, ఉస్మానియా హాస్పిటల్ సూపరింటెండెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుని బైక్ దగ్ధం

నవతెలంగాణ-రామన్నపేట



మండలంలోని లక్ష్మాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తుల కృష్ణ గౌడ్ ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని దుండగులు దగ్ధం చేసిన సంఘటన శుక్రవారం మధ్యరాత్రి చోటు చేసుకుంది. పోలీసులు, బాధ్యత కుటుంబ సభ్యులు తెలిపినవిరాల ప్రకారం బత్తుల కృష్ణ గౌడ్ తన ద్విచక్ర వాహనాన్ని రోజు తన ఇంటి ఆరు బయట పార్కు చేస్తూ ఉంటారు. అలాగే శుక్రవారం పనులు ముగించుకుని వచ్చి యధావిధిగా ఇంటి ముందు పార్కు చేశారు. మధ్యరాత్రి గుర్తుతెలియని దుండగులు వాహనంపై పెట్రోల్ పోసి నిప్పు పెట్టి దగ్ధం చేశారు. పెద్దగా వెలుతురు వస్తుండడం తోపాటు శబ్దం రావడాన్ని గమనించిన బత్తుల కృష్ణ గౌడ్ మేల్కొని బయటికి వచ్చి చూసేసరికి వాహనం తగలబడుతూ ఉండడంతో కుటుంబ సభ్యులను, ఇతరులను పిలిచి నీరు పోసి మంటలను ఆర్పారు. అప్పటికే ద్విచక్ర వాహనం పూర్తిగా దగ్ధమైంది. బత్తుల కృష్ణ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై లక్ష్మయ్య తెలిపారు. ఆధారాలు సేకరించడానికి క్లూస్ టీమ్‌ను, డాగ్ స్క్వాడ్‌ను రప్పించినట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేకనే ఈ దుర్మార్గం

రాజకీయాలలో క్రియాశీలకంగా పనిచేస్తున్న నన్ను రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేకనే ఇలాంటి దుర్మార్గాలకు పాల్పడుతున్నారని సీనియర్ కాంగ్రెస్ నాయకులు బత్తుల కృష్ణ గౌడ్ ఆరోపించారు. శుక్రవారం సంఘటన స్థలంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ ఘటనకు కారణమైన వారిని గుర్తించి, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

మతిస్థిమితం లేని వ్యక్తిని అనాథ ఆశ్రమానికి తరలించిన ఎస్సై

నవతెలంగాణ-రామన్నపేట



రామన్నపేట పట్టణంలో గత పదిహేను రోజులుగా మతిస్థిమితం లేకుండా తిరుగుతున్న వ్యక్తిని శనివారం స్థానిక ఎస్సై ఎం లక్ష్మయ్య శనివారం గమనించి చౌటుప్పల్ వంటలు కేంద్రంలో ఉన్న అమ్మానాన్న అనాథ ఆశ్రమకు స్థానిక యువకుల సహాయంతో ఆటోలో తరలించారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు జెట్టి శివ ప్రసాద్, నీర్నెముల వార్డు సభ్యులు, యువజన నాయకులు నోముల ప్రవీణ్, సుర్వి సతీష్, జెల్లెల మత్యగిరి, చింటూ, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి ఎంపీగా చామలకు టికెట్ ఇవ్వాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుండి భువనగిరి పార్లమెంటు సభ్యులుగా ఏపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చామల కిరణ్‌కుమార్ రెడ్డికి టికెట్ ఇవ్వాలని, జిల్లా ఎంపీటీసీల ఫోరం ఉపాధ్యక్షులు రాఘవపురం ఎంపీటీసీ ఆరే ప్రశాంత్, అధిష్టానాన్ని కోరుతూ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కష్టపడ్డ వారికే టికెట్లు ఇవ్వాలని, అధికార బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన ప్రజా వ్యతిరేక కార్యక్రమాలకు వ్యతిరేకంగా పార్టీ ఇచ్చిన ప్రతి పిలుపుకు చామల స్పందించారని గుర్తు చేశారు.

నృసింహుని నిత్యకల్యాణం

నవతెలంగాణ-మఠంపల్లి



మట్టపల్లి శ్రీలక్ష్మీనర్సింహాస్వామి నిత్యకల్యాణం శనివారం వైభవంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, చెన్నూరు విజయ్ కుమార్, దేవాలయ అర్చకులు తూమాటి శ్రీనివాసాచార్యులు, పద్మనాభాచార్యులు, లక్ష్మీనర్సింహా మూర్తి, ఆంజనేయ చార్యులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న వృద్ధదంపతులు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన బైరెడ్డి విజయమ్మ నాగార్జునరెడ్డి దంపతులు చివ్వెంల మండలం దురాజ్‌పల్లిలోని చార్లెట్ అనాథాశ్రమంలో అనాథ పిల్లలలు చలి తీవ్రతతో ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకుని 35 మంది అనాథపిల్లలకు దుప్పట్లు పంపిణీ చేసి మానవత్వం చాటుకున్నారు.హోం నిర్వాహకుడు డేవిడ్ రాజు మాట్లాడుతూ దంపతుల సహాయ సహకారాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఐతరాజు మంజల, సాగర్, తకెళ్ళపల్లి సోమయ్య, చెన్నబోయిన వెంకన్న, ఐతరాజుపాపులు తదితరులు పాల్గొన్నారు.



ఓటరు జాబితా రూపకల్పనపై శిక్షణ

- బీఎల్‌ఓల పాత్రకీలకం
- అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలో ఓటరుజాబితా రూపకల్పన పకడ్బందీగా ఉండాలని,బీఎల్‌ఓల పాత్ర కీలకమని అదనపు కలెక్టర్ ఏ. వెంకటరెడ్డి అన్నారు.శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్‌హాల్‌లో జిల్లాలోని అసెంబ్లీ నియోజక వర్గాల వారీగా ఓటరు జాబితా రూపకల్పనకు బీఎల్‌ఓలు చేపట్టాల్సిన విధివిధానాలపై ఏఎల్‌ఎంటీలకు శిక్షణా కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. వికలాంగులు, 80 ఏండ్ల వృద్ధులు అలాగే యువత ఓటింగ్ శాతం పెరిగేలా బీఎల్‌ఓలు ప్రత్యేక కృషి చేయాలని సూచించారు. ఓటరుజాబితాలో సర్వీస్ ఓటర్ల వివరాలు ఉండాలని ఎన్నికలసంఘం బీఎల్‌ఓల వ్యవస్థను ప్రారభించిందని తెలిపారు. ఒక కుటుంబ ఓటర్ల వివరాలు ఒకే బూత్‌లో ఉండేలా చూడాలన్నారు.మార్పులు, చేర్పుల వివరాలను పరిశీలన చేయాలని, ఇంటింటి సర్వేలో భాగంగా ఓటర్ ఇంటి పేరు, సెల్ నెంబర్లు, ఇంటి అడ్రస్ తప్పక పొందుపర్చాలని సూచించారు.ఈ



కార్యక్రమంలో ఎస్ఎల్ఎంటీ రమేశ్, డీఎల్ఎంటీలు,తహసీల్దార్లు ఆర్.అమీన్‌సింగ్, టి.సాయిగౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్

- మాజీమంత్రి దామోదర్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

నియోజకవర్గ పరిధిలో ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్టు మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు.శనివారం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన ప్రజా దర్బార్‌ను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. 9ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలు అనేక రకాల ఇబ్బందులు పడ్డారని తెలిపారు. అందుకే ప్రజలు నియంతపాలనకు చరమ గీతం పాడి కాంగ్రెస్‌కు పట్టం కట్టారన్నారు. ప్రస్తుతం నియోజకవర్గ పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం ప్రతిరోజు స్థానిక పార్టీ ఆఫీస్‌లో ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని తెలిపారు.ప్రజలు తమ తమ సమస్యలను నేరుగా వచ్చి తనతో చెప్పుకోవచ్చని కోరారు.సమస్యలను విని అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్,పట్టణ అధ్యక్షుడు అంజద్



అలీ,మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కక్కిరేణి శ్రీనివాస్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహిమ్,నరేందర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శరైతుల వ్యవస్థను పునరుద్ధరించాలి



నవతెలంగాణ-కోదాడరూరల్

రాష్ట్రంలో ఆదర్శరైతుల వ్యవస్థను పునరుద్ధరించాలని కోరుతూ శుక్రవారం హైదరాబాద్ ప్రగతిభవన్లో ప్రజావాణి కార్యక్రమంలో ఆదర్శ రైతులు విన్నవించుకున్నట్లు శనివారం ఓ ప్రకటనలో తెలియజేశారు.ఈ సందర్భంగా ఆదర్శ రైతు రాష్ట్ర అధ్యక్షులు వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు అన్నెం పాపిరెడ్డి, సైదులుతో కలిసి పలువురు ఆదర్శ రైతులు మాట్లాడారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి స్వామినాథన్ సిఫారసు మేరకు గ్రామాలలో 250 మంది రైతు కుటుంబాలకు ఒక ఆదర్శ రైతును నియమించి రైతులకు ప్రభుత్వ అధికారులకు అనుసంధానంగా ఆదర్శ రైతులను నియమించి కొనసాగించాలన్నారు.2014లో వచ్చిన తెలంగాణ ప్రభుత్వం ఆదర్శ రైతుల వ్యవస్థను తొలగించి రైతుసమన్వయ సమితిల పేరు మీద ఒక కమిటీని నియమించారు. ఆ కమిటీ ఎప్పుడు కూడా రైతులకు సలహాలు,సూచనలు ఇవ్వలేదన్నారు.నవంబర్‌లో జరిగిన సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఆదర్శ రైతుల వ్యవస్థను పునరుద్ధరిస్తామని మేనిఫెస్టోలో చెప్పడం జరిగిందని, దీని కనుగుణంగా రాష్ట్రవ్యాప్తంగా 16,200 మందిని ఆదర్శ రైతులు ఉన్నారన్నారు.ఆదర్శరైతుల వ్యవస్థను పునరుద్ధరించాలని కోరారు.

గంజాయి సేవిస్తున్న యువకుడి అరెస్టు



నవతెలంగాణ-తుంగతుర్తి

గంజాయి సేవిస్తున్న యువకుడిని శుక్రవారం రాత్రి అదుపులోకి తీసుకొని అరెస్టు చేసిన సంఘటన మండల కేంద్రంలో శనివారం చోటు చేసుకుంది.స్థానిక సీఐ బ్రహ్మ మురారి,ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన కడారి గణేష్ తండ్రి లేట్ కృష్ణ వయసు 19 సంవత్సరాలు ఇటీవల చెడు వ్యసనాలకు అలవాటుపడి గంజాయికి బానిస అయ్యాడు.ఈ క్రమంలో అతడు తరచూ హైదరాబాదులోని దూల్ పేటకు వెళ్లి అపరిచిత వ్యక్తుల దగ్గర గంజాయి కొనుగోలు చేసి తుంగతుర్తికి వచ్చి ఎవరికి తెలియకుండా ఇంట్లో దాచి కుటుంబ సభ్యులకు అనుమానం రాకుండా గంజాయి తాగుతుండేవాడని తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఎవరూ లేని సమయం చూసి అనుమానాస్పదంగా తిరుగుతూ గంజాయి తాగుతున్నాడని సమాచారము రాగా పోలీసులు వెళ్లి అతడిని తనిఖీ చేశారు.అతడి వద్ద 250 గ్రాముల గంజాయి పాకెట్ లభించింది అని తెలిపారు.అతడిని విచారించగా ఇటీవల హైదరాబాద్కు వెళ్లి అక్కడ గుర్తు తెలియని వ్యక్తుల వద్ద వెయ్యి రూపాయలు చెల్లించి గంజాయి పాకెట్ కొనుగోలు చేశానని తెలిపాడు.ఈ మేరకు అతడినీ తాసిల్దార్ ముందు ప్రవేశపెట్టి పంచుల సమక్షంలో ఎలక్ట్రానిక్ కాంటా ద్వారా గంజాయిని తూకం వేసామని అది 250 గ్రాములు ఉన్నట్లు తెలిపారు.ఈ మేరకు అతనిపై కేసు నమోదు చేసి కోర్టులో ప్రవేశపెట్టినట్లు తెలిపారు.

ఇసుకడంప్ సీజ్

నవతెలంగాణ -మద్దిరాల

మండలంలోని జీ కొత్తపల్లి గ్రామంలో ఇసుక వ్యాపారులు ఎలాంటి అనుమతులు లేకుండా భారీ మొత్తంలో (సుమారు 20 ట్రాక్టర్ల)నిలువ ఉన్న ఇసుక ను అధికారులు గమనించి అట్టి ఇసుక డంప్‌ను రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వహిద్ సీజ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమంగా ఎవరైనా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ మండలకమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం మండలకేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు తాటికొండ సీతయ్య, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్,లకావత్ యాకునాయక్ పాల్గొన్నారు.

తిరుమలగిరి : మండలకేంద్రంలోని చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే గాదరికిశోర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈసందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షులు



తుంగతుర్తి



తిరుమలగిరి

సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, ఎంపీపీ స్నేహలత, పీఏసీఎస్ చైర్మెన్ పాలెపు చంద్రశేఖర్ మాజీ ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు తెడ్డు భాస్కర్, కౌన్సిలర్ కుదురుపాక శ్రీలత రాములు,మోడెపు సురేందర్, యాకూబ్ నాయక్, మహేశ్వరం సందీప్‌నేత, కందుకూరిబాబు, లింగాలసురేష్, దయాయాదవ్,త్రిశూల్, అడ్డబొట్టుచారి, సర్పంచులు ఎర్ర శోభాశ్రీనివాస్, దేవానాయక్, నరేష్, చింటూ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మద్దిరాల: తుంగతుర్తి మాజీ శాసన సభ్యులు గాదరి కిశోర్ కుమార్ జన్మదిన వేడుకలను మండలకేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఎస్‌ఏ రజాక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు దుగ్యాల రవీందర్‌రావు,నాగెళ్లి శ్రవణ్‌కుమార్, దామెర్ల వెంకన్న,వడ్డాణం మధుసూదన్,పాలబిందెల శ్రీను, కొమురయ్య,వల్లపుయాకయ్య తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్: మండలకేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఆ పార్టీ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్ కేక్ కట్ చేసి పంచారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ కనకటి వెంకన్న, బీఆర్ఎస్ మండల ప్రధానకార్యదర్శి బత్తుల సాయిల్‌గౌడ్, నాయకులు భూరెడ్డి సంజీవరెడ్డి,బత్తుల విద్యాసాగర్, చూడి లింగారెడ్డి, పన్నాల సైదిరెడ్డి,మన్నెం రమేశ్, తదితరులు



మద్దిరాల

పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధిలో సుబ్బరామయ్య సేవలు చిరస్మరణీయం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణ అభివృద్ధిలో మాజీ సర్పంచ్ చిట్టబత్తిని సుబ్బరామయ్య చేసిన సేవలు చిరస్మరణీయమని పలువురు పట్టణ ప్రముఖులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు పేర్కొన్నారు. శనివారం ఆయన 14వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని రాజీవ్ చౌక్ చౌరస్తాలో ఉన్న ఆయన విగ్రహానికి వారి కుటుంబ సభ్యులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సుబ్బరామయ్య సర్పంచ్ గా, మార్కెట్ కమిటీ చైర్మన్ గా యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ ట్రస్ట్ బోర్డు మెంబర్‌గా విశేష సేవలు అందించారని ఈ సందర్భంగా వారు చేసిన సేవలను స్మరించారు. నేటి తరం నాయకులు వారిని ఆదర్శంగా తీసుకొని వారు చూపిన బాటలో నడవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో వరప్రసాద్, నరసింహారావు, మామిళ్ళపల్లి శివరామయ్య, సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, ముత్తినేని సైదేశ్వరరావు, వంగవీటి రామారావు, తొండపు సతీష్, గుల్లపల్లి. సురేష్,బత్తిని. హనుమంతరావు, ఉప్పగండ్ల. శ్రీను, హబీబ్, చింతలపాటి. శ్రీను, పాలూరి. సత్యనారాయణ, బషీర్, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

దాతృత్వం చాటిన కౌన్సిలర్ అన్నెపర్తి రాజేశ్

నవతెలంగాణ-సూర్యాపేట

చలి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని వృద్ధులకు కౌన్సిలర్ అన్నెపర్తి రాజేష్ దుప్పట్లు పంచి తన దాతృత్వం చాటుకున్నారు.శనివారం స్థానిక 20వ వార్డు జమ్మిగడ్డలో 50 మంది పేద వృద్దులకు ఆయన దుప్పట్లు అందజేసి మాట్లాడారు.వార్డులోని వృద్ధులు చలికి తట్టుకోలేరని భావించి ఇంటింటికీ తిరిగి వారికి దుప్పట్లు పంచడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతి సంవత్సరం ఇలాగే పేదవృద్ధులకు పంచుతున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు వెలుగుకలమ్మ, నాగరాజ్, సాయి, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.



ధనుర్మాస ఉత్సవానికి అన్ని ఏర్పాట్లూ పూర్తి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పట్టణంలోనీ వేణుగోపాల సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఈనెల 17వ తేదీ నుండి జరిగే ధనర్మాస ఉత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కొండారెడ్డి శనివారం తెలిపారు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేసినట్టు తెలిపారు.ఆదివారం ఉదయం గోమాత విష్ణు రామానుజ అర్చనలు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో స్థానాచార్యులు,భక్తులు పాల్గొన్నారు.

సన్నిధానంలో స్వాములకు అన్నదానం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని హుజూర్‌నగర్‌రోడ్డులో గల గాలి రమేశ్‌నాయుడు బ్రదర్స్ సన్నిధానంలో అయ్యప్ప స్వాములకు ఎనిమిదేండ్లుగా అన్నదానం నిర్వహించడం అభినందనీయమని చిలుకూరు జెడ్పీటీసీ శిరీషనాగేంద్రబాబు అన్నారు.శనివారం సన్నిధానంలో అన్నదాతగా వ్యవహరించి స్వాములతో కలిసి అన్నదానాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు మాతృమూర్తి అక్కమ్మ కూతుర్లు ప్రవల్లి, శ్రీవల్లి,నిర్వాహకులు గాలి శ్రీనివాస్‌నాయుడు, సీతారాంసింగ్,గురు స్వామిరంగారావు,పట్టా.నాగరాజు,కందిబండ. మోహన్‌రావు పాల్గొన్నారు.

'అధిక పాలదిగుబడికి బహువార్షిక పశుగ్రాసం తప్పనిసరి'

నవతెలంగాణ-కోదాడరూరల్

అధిక పాలదిగుబడికి బహువార్షిక పశుగ్రాసలను తప్పనిసరి సాగు చేసుకోవాలని డాక్టర్ శ్రీనివాసరావు రైతులకు సూచించారు.శనివారం మండల పరిధిలోని రెడ్లకుంట గ్రామంలో రాష్ట్రీయ కెమికల్స్, ఫెర్టిలైజర్ లిమిటెడ్ ఆధ్వర్యంలో పశువైద్య, పశు సంవర్ధక శాఖ ఉచిత పశు వైద్యశిబిరాన్ని గ్రామసర్పంచ్ సాదినేని లీలా అప్పారావు ప్రారంభించారు.గర్భకోశ వ్యాధుల పశువులకు,గొడ్డుమోతు పశువులుకు చికిత్స చేశారు. దూడలకు నత్తల మందులు తాగించారు. పది వేల రూపాయల మందులు ఉచితంగా పంపిణీ చేసి ఆయన మాట్లాడారు. 26 పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స చేశారు. 67 పశువులకు సాదారణ చికిత్స, 30 దూడలకు నట్టల నివారణా మందులను తాగించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ కెమికల్స్, ఫెర్టిలైజర్ లిమిటెడ్ ప్రవీణ్, జి డి సీనియర్ మేనేజర్ రాకేష్, వైస్ ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య, డాక్టర్లు రత్నావత్ నాగేంద్రబాబు, పోటు వెంకటేశ్వరరావు, నాయని శ్రీను, కళ్యాణం ప్రసాద్, మల్లెల ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.



రెండు ఇండ్లల్లో చోరీ

నవతెలంగాణ-చిలుకూరు

దొంగతనానికి రెండు ఇళ్లలో తాళం వేసిన చోరీ అయిన సంఘటన శనివారం తెల్లవారుజామున చోటు చేసుకున్నది పోలీసులు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బేతవోలు గ్రామానికి చెందిన షేక్ మన్సూర్ దొంగరి నరసింహారావు రెండు ఇల్లు పక్కనే ఉండడంతో ఇద్దరు ఇండ్లలో చోరీ జరిగినది షేక్ మన్సూర్ బంధువుల ఒక పెళ్లి కార్యక్రమానికి వెళ్లగా దొంగరి నరసింహారావు పక్క గ్రామమైన హుజూర్నగర్ లో ఓ రైస్ మిల్లులో గుమస్తాగా పనిచేస్తున్న క్రమంలో డ్యూటీ మీద వెళ్ళాడు భార్య తల్లిగారింటికి వెళ్లినది ఈ క్రమంలో రెండు ఇళ్లకు తాళాలు వేయడంతో ఎవరూ లేరని గమనించిన గుర్తుతెలియని వ్యక్తులు రెండిళ్ల తాళాలను పగలగొట్టి ఇంట్లో చొరబడి మన్సూర్ ఇంట్లో ఏడు లక్షల నగదు రెండు తులాల బంగారం పది తులాల వెండి బంగారి నరసింహారావు ఇంట్లో 52,000 నగదు తులం బంగారం 10 తులాల వెండి చోరీకి గురైనట్లు తెలిపారు దొంగరి నరసింహారావు డ్యూటీ ముగించుకుని శనివారం తెల్లవారుజామున ఇంటి దగ్గరికి రాగా తాళం పగలగొట్టి ఉండడంతో దొంగతనం జరిగినట్లుగా తెలుసుకొని పక్కన ఉన్న పక్కింటి మలుసురును పిలవగా స్పందన రాకపోవడంతో వాళ్ళ ఇంటికి వెళ్లి చూడగా వాళ్ళ తాళం పగలగొట్టడంతో విషయం మలుసూరుకు ఫోన్ లో చెప్పి ఇద్దరూ కలిసి చిలుకూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు విషయం తెలుసుకున్న పోలీసులు హుటా హుటాన సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేశారు క్లో స్ టీం పోలీసులు వేలిముద్రలు సేకరించారు బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చిలుకూరు ఏఎస్ఐ పులి వెంకటేశ్వర్లు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు దొంగతనం జరిగిన రెండు ఇల్లు బెల్టు షాపులు కావడంతో విషయం తెలిసిన వాళ్ళే దొంగతనం చేసి ఉంటారని పలువురు ప్రజలు అంటున్నారు.



విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని టౌన్ సీఐ రాము అన్నారు.శనివారం పట్టణంలోని స్థానిక ఎస్వీ హైస్కూల్ విద్యార్థులు పాఠశాల విద్యలో భాగంగా పట్టణ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా సీఐ రాము విద్యార్థిని విద్యార్థులకు పోలీస్‌స్టేషన్‌లో జరుగు వివిధ రకాల కేసుల గురించి వివరించారు.విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదివి భవిష్యత్‌లో మంచి ఉద్యోగాలను సాధించి తల్లిదండ్రులకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. విద్యార్థులు అడిగిన వివిధ ప్రశ్నలకు ఆయన బదులిచ్చారు.పోలీస్ స్టేషన్ సందర్శన ద్వారా సివిల్ కేసులు, క్రిమినల్ కేసులు పట్ల అవగాహన పొందామని విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వల్లిపద్మ, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు రాజా, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అంజయ్య సురేష్, బాలసైదులు, జానీ, నవాజ్, సైదా, అనూష, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు స్మార్ట్ టెలివిజన్ బహూకరణ

నవతెలంగాణ-నేరేడుచర్ల

సూర్యాపేట జిల్లా, నేరేడుచర్ల మండలం, పెంచికల్‌దిన్న గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు హైదరాబాద్లో స్థిరపడిన రిటైర్డ్ రైల్వే ఉద్యోగి తక్కిలపాటి రవీంద్రనాథ్ ఠాగూర్ తన భార్య అయిన తక్కిలపాటి ప్రమీలారాణి జ్ఞాపకార్థం రూ.30 వేల ఖరీదు చేసే స్మార్ట్ టీవీని బహూ కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఎస్.అనిల్ కుమార్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్.శ్రీని వాసరావు, అరబండి రామచంద్రయ్య కనకదుర్గ ట్రస్ట్ చైర్మెన్ వల్లంశట్ల.లచ్చయ్య, రిటైర్డ్ ప్రిన్సిపల్ వల్లంశట్ల నర్సింహారావు, గ్రామ పెద్దలు సుంకర శ్రీరామ్మూర్తి, వల్లంశట్ల కోటేశ్వరరావు, వల్లంశట్ల భుజంగరావు, వేణు ఎస్ఎంసి చైర్మన్ యం.సావిత్రి, ఉపాధ్యాయులు వీర్య, శ్యాం ప్రసాద్, అనిత తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షునిగా బైరునాగరాజుగౌడ్

నవతెలంగాణ-సూర్యాపేట

కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షులుగా బైరు నాగరాజుగౌడ్ ఎన్నికయ్యారు.శనివారం స్థానిక ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో ఈ మేరకు మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ఆయనకు ఎన్నికైనపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బైరు నాగరాజుగౌడ్ మాట్లాడుతూ పట్టణంలో కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకు వస్తున్న ఆరు గ్యారెంటీ పథకాలు ప్రజలకు అందే విధంగా కృషి చేస్తానని తెలిపారు.తన ఎన్నికకు సహకరించిన ఏఐసీసీ నాయకులు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొప్పులవేణారెడ్డి, పోతుభాస్కర్, డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్, పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండి.అంజద్‌అలీలకు కృతజ్ఞతలు తెలిపారు.



పాఠశాలల్లో పేరెంట్స్ మీటింగ్ కొనసాగించాలి

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎస్

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన బోధన అందాలంటే పేరెంట్స్ మీటింగ్ కొనసాగించాలని ఎంపీడీవో మల్సూర్‌నాయక్ తెలిపారు. శనివారం ఆత్మకూరుఎస్,నెమ్మికల్ పాఠశాలల స్థాయి సమావేశాల్లో ఆయన మాట్లాడారు.. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ప్రగతి పాఠశాల ల అభివృద్ధి,మెరుగైన బోధన అందేలా పాఠశాలలో అధిక సంఖ్యలో విద్యార్థుల నమోదుకు ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ దారసింగ్, శ్రీహరి,భగ్యమ్మ, శంకర్ నాయక్, సుదర్శన్ రెడ్డి, నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కుంభంను కలిసిన నవభారత్ యూత్ సభ్యులు



నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేసిన నవభారత్ యూత్ అసోసియేషన్ సభ్యులు. ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే భువనగిరికి మల్టీపర్పస్ స్పోర్ట్స్ స్టేడియంకి 10 ఎకరాల భూమి కేటాయింపజేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో నవభారత్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సరగడ కరుణ్, కొత్త రాజశేఖర్ రెడ్డి, అగ్రి అవినాష్, సి హెచ్ వినయ్, హరీష్, నరహరి, విశాల్‌లు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల నుండి వచ్చిన బీర్ల ఐలయ్య

సభలో ఐలయ్య గురించి ప్రస్తావించిన సీఎం రేవంత్



నవతెలంగాణ-ఆలేరుటౌన్

2023 శాసనసభ ఎన్నికలలో బడుగు బలహీన వర్గాల నుండి, శాసనసభ సభ్యులుగా ఆలేరు నియోజకవర్గం నుండి బీర్ల ఐలయ్య ఎన్నికయ్యారని అదే ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి తుంగతుర్తి శాసనసభ్యులుగా మందుల సామెల్, ఇతర జిల్లాల నుండి మరికొందరు శాసనసభ్యులుగా బడుగు బలహీన వర్గాల నుండి ఎన్నికయ్యారని మరెందరో కాంగ్రెస్ పార్టీ సభ్యులుగా ఎన్నికయ్యారని అసెంబ్లీ సమావేశాలలో సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ గొప్పతనం గురించి వివరించారు.

21న జిల్లా స్థాయి యువ కళాకారుల ఎంపిక


నవతెలంగాణ-భువనగిరి

27వ జాతీయ యువజనోత్సవాల సందర్భంగా జిల్లా స్థాయి యువ కళాకారుల ఎంపిక ఈ నెల 21న భువనగిరిలో ఉదయం 9:30 గంటలకు నిర్వహించనున్నట్టు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి కే ధనుంజయ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనే వారి వయస్సు 15-29 ఏండ్ల లోపు ఉండాలని పేర్కొన్నారు.. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం పొందిన కళాకారులను రాష్ట్ర స్థాయి లో పాల్గొనేందుకు పంపించనున్నట్టు తెలిపారు. అక్కడ ఎంపిక చేసిన ఉత్తమ కళాకారులు జనవరి 12నుండి 16వ తేదీ వరకు జరిగే జాతీయ స్థాయి యువజనోత్సవాలలో పాల్గొంటారని తెలిపారు. సాముహిక ప్రదర్శనలు, జానపద నృత్యము, ఒక్కొక్క బృందంలో అందరూ కలిపి 10 మంది వరకు మాత్రమే అనుమతించనున్నట్టు పేర్కొన్నాఉ.జానపద నృత్యం ఒక్కొక్క బృందంలో అందరు కలిపి 5 మంది వరకు మాత్రమే అనుమంతించనున్నట్టు తెలిపారు. వ్యాస రచన పోటీ ఎంపిక చేసిన అంశం పై ఇంగ్లీష్ లో60 నిమిషాలు రాయాల్సి ఉంటుందని పేర్కొన్నారు.ఈ నెల 20 లోపు వారి పేరు , వయసు. పుట్టిన తేదీ, ఆదార్, అడ్రస్, ఫోన్ నెంబర్, ప్రదర్శన పేరు మొదలగు వివరాలతో ఈ-మెయిల్ అడ్రస్ కు dysoy-adadri@gmail.com గాని లేదా జిల్లా యువజన క్రీడల అధికారి కార్యాలయంలో ఇవ్వాలని పేర్కొన్నారు. వివరాల కోసం 8309992451 ,8374333378 నెంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు.

రాచకొండను.. పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలి!

- కాంగ్రెస్ ప్రభుత్వమైన రాచకొండను అభివృద్ధి చేయాలి
- అమలుకు నోచని గత ముఖ్యమంత్రి హామీ

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



9 ఏళ్ల తర్వాత నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వంమైనా రాచకొండను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్ది అభివృద్ధి చేయాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. రాచకొండలు అద్భుతమైన కొండలని,రాచకొండను ప్రపంచ స్థాయి చిత్ర నగరిగా తీర్చిదిద్దుతానని, పారిశ్రామిక కారిడార్ నెలకొల్పుతామని మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు ఈ ప్రాంత ప్రజలకు హామీ ఇచ్చారు.అందుకు ఈ గుట్టలు అనువైనవా..కావో.. తెలుసుకునేందుకు 2014 డిసెంబర్ 15న అప్పటి రాష్ట్ర మంత్రులు గుంత కండ్ల జగదీశ్ రెడ్డి పట్నం మహేందర్ రెడ్డి, నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల కలెక్టర్లతో కలిసి హెలికాప్టర్ ద్వారా ఏరియల్ సర్వే నిర్వహించారు. నల్లగొండ రంగారెడ్డి జిల్లాలకు చెందిన ఇద్దరి మంత్రులతో పాటు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల తో కలిసి మూడు పర్యాయాలు హెలికాప్టర్ ద్వారా గుట్టలను చుట్టి వచ్చారు.మూడు గంటలకు పైనే రాచకొండ గుట్టలోనే గడిపారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. బేగంపేట విమానాశ్రయం నుంచి కేవలం 11 నిమిషాల్లోనే రాచకొండకు వచ్చానన్నారు. రాష్ట్ర రాజధానికి అతి సమీపంలో ఉందన్నారు. వేలాది ఎకరాల ప్రభుత్వ భూముల్లో కొండలు విస్తరించి ఉన్నాయన్నారు. ప్రపంచ గుర్తింపు కలిగిన చిత్ర నగరని, పారిశ్రామిక కారిడార్ ను నిర్మిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం రామోజీ ఫిలిం సిటీకి వెళ్లి ఒక రోజంతా అక్కడే గడిపారు. ఏం జరిగిన విషయం ఎవరికీ తెలువదు కానీ కెసిఆర్ ఇచ్చిన హామీ మాత్రం అమలుకు నోచుకోలేదు. రాచకొండ ప్రాంత ప్రజలు 9 ఏండ్లుగా కేసీఆర్ హామీ అమలవుతుందనే ఆశతో గడిపారు.గత ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ హామీగానే మిగిలిపోయింది తప్ప అమలుకు నోచుకోలేదని ఈ ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వమైన రాచకొండను పారిశ్రామిక కారిడార్ తో పాటు చిత్ర నగరిగా అభివృద్ధి చేసి ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి కల్పించాలని కోరుతున్నారు. రాచకొండలో మొత్తం 14,765.27 ఎకరాల భూమి ఉంది. ఇందులో 2217.20 ఎకరాల పట్టాభూమి 2956.01 ఎకరాల ప్రభుత్వ భూమి 8945.09 ఎకరాల అటవీ భూమి ఉంది. అప్పటి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పారిశ్రామిక విధానంలో భాగంగా 2015 జూన్ 12న హైదరాబాదులో నిర్వహించిన పారిశ్రామికవేత్తల సదస్సులో ముఖ్యమంత్రి రాచకొండ గుట్టలను పరిశీలించాలని పారిశ్రామిక, శాస్త్రవేత్తలను కోరారు. స్పందించిన రుయో గ్రూప్ ఆఫ్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ మరుసటిరోజే రాచకొండ గుట్టలను సందర్శించారు. ప్రభుత్వం తమకు కావాల్సిన భూమి ఇస్తే పారిశ్రామిక వాడలను నిర్మిస్తామని పేర్కొన్నారు. అభివృద్ధి చెందిన దేశాల శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి పరుస్తామని సీఎం ప్రకటించిన విషయం తెలిసిందే నాటి నుండి నేటి వరకు పారిశ్రామిక వాడల ఊసే లేదని ఈ ప్రాంత ప్రజలు విమర్శిస్తున్నారు. నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వమైన రాచకొండను అభివృద్ధి పరచాలని కోరుతున్నారు.

సీపీఐ(ఎం) – లబ్దిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి



లబ్దిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి

- సీపీఐ(ఎం)రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలో సింగన్నగూడెం దగ్గరలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు నిధులు కేటాయించి మరమ్మతులు చేసి లబ్దిదారులకు వెంటనే ఇవ్వాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టిపల్లి అనురాధ ప్రభుత్వాన్ని కోరారు. ఆ పార్టీ పట్టణ ఆఫీసులో పట్టణ కమిటీ సమావేశాన్ని పట్టణ సెక్రటేరియట్ సభ్యులు గంధమల్ల మాతయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భువనగిరి పట్టణంలో ఎన్నికల ముందు పాలకులు సౌకర్యాలు లేకున్నా డబుల్ బెడ్ రూమ్‌లను లబ్దిదారులకు ఇచ్చారన్నారు. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ లకు నిధులు కేటాయించి లబ్దిదారులకు ఇవ్వాలన్నారు. పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ,బీఆర్ఎస్ అభ్యర్థులు వారి వ్యాపారాల కోసం డబ్బు, మద్యం ఓటర్లకు విచ్చలవిడిగా పంచి ఓట్లు వేయించుకున్నారన్నారు. సీపీఐ(ఎం) అభ్యర్థికి ఎలాంటి ప్రభావాలకు లొంగకుండా ఓట్లు వేసిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఆ పార్టీ పట్టణ కార్యవర్గ సభ్యులు వనం రాజు బద్దెల ఎల్లయ్య వల్దాస్ అంజయ్య దండుగిరి కల్లూరి నాగమణి పాల్గొన్నారు.



ప్రభుత్వ భూమికి హద్దులు ఏర్పాటు చేయాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని హనుమాపురం గ్రామ ప్రభుత్వ భూమికి హద్దులు ఏర్పాటు చేయాలని, అ భూమిలో పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు డిమాండ్ చేశారు. శనివారం హన్మాపురం గ్రామ ప్రభుత్వ సర్వే నెంబర్ 28 లో 76 ఎకరాల భూమిని ఆయన ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏషాల అశోక్‌తోపాటు గ్రామస్తులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హనుమాపురం గ్రామంలోని ప్రభుత్వ భూమికి హద్దులు ఏర్పాటు చేయాలని ఇట్టి భూమిలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు మట్టిని తవ్వి తీసుకుపోతున్నారని వెంటనే రెవెన్యూ అధికారులు కాపలా వ్యక్తిని నియమించాలని డిమాండ్ చేశారు. ఇంటి స్థలాలు లేని పేదవారు దరఖాస్తులు చేసుకున్న వారందరికీ ఇంటి స్థలాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి లక్ష్మయ్య, హనుమాపురం గ్రామ నాయకులు నాగపురి యాదగిరి, ముదుగుల సుజాత, రంగమ్మ నాయుడు, దుర్గాభవాని, రంగ బాలకృష్ణ, రంగా అచ్చయ్య పాల్గొన్నారు.

దేశంలో న్యాయమూర్తికే రక్షణ కరువు

- ఐలూ జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి

దేశంలో అత్యున్నత పౌరులు న్యాయమూర్తికే రక్షణ కరువైందని, సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని ఐలూ జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక బార్ అసోసియేషన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉత్తరప్రదేశ్‌లోని మహిళా జడ్జిపై లైంగిక వేధింపులకు గురిచేసిన ఘటనపై తక్షణమే విచారణ జరిపి నిందితులను కఠిన శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కుక్క దువ్వ సోమయ్య, తడక మోహన్, బోల్లేపల్లి కుమార్, బొడ్డు కిషన్, భీమగోని శ్రీనివాస్, ఆకుల మల్లేశం, ఖయ్యూం పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ సాయం పది లక్షలకు పెంపు హర్షణీయం

- ప్రముఖ వ్యాపారవేత్త కూనూరు సాయికుమార్ గౌడ్

నవతెలంగాణ-రామన్నపేట



తెలంగాణ రాష్ట్ర మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడంతోపాటు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథక సాయము పది లక్షల వరకు పెంచడం హర్షణీయమని ప్రముఖ వ్యాపారవేత్త కూనూరు సాయికుమార్ గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీల హామీలను అమలుకు శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్రంలోని పేదలందరికీ వైద్య సాయం ఆరోగ్యశ్రీ బడ్జెట్ ను పెంచడం వలన పేద ప్రజలకు ఆరోగ్యం పట్ల భరోసా కలిగిందన్నారు. మరో నాలుగు గ్యారెంటీ పథకాలను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలోనే అమలు పరుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలు అప్పుడే విమర్శలు చేయడం సరికాదని, వెటకారంగా, వ్యంగంగా మాట్లాడడం మానుకోవాలన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో మిస్ అవుతున్న దరఖాస్తులు

- అవస్థలు పడుతున్న ప్రజలు
- కొడారి వెంకటేష్ సామాజిక కార్యకర్త

నవతెలంగాణ-భువనగిరిరూరల్



రి జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సమస్యల పరిష్కారం కోసం, కుల, ఆదాయ సర్టిఫికెట్ల కోసం చేసుకున్న దరఖాస్తులు కనిపించకుండా పోతున్నాయని, దీంతో దరఖాస్తుదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ అన్నారు. శనివారం భువనగిరి తహసీల్దార్ కార్యాలయంలో సామాజిక కార్యకర్తలు పోచం సోమయ్య, చింతా బాలయ్య లతో కలిసి దరఖాస్తుదారులతో మాట్లాడారు. విద్యార్థులు కుల, ఆదాయ సర్టిఫికెట్ లో కోసం పాఠశాల , కళాశాల తరగతులు వదులుకుని తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారన్నారు. ఎన్నికల సమయంలో విధులు నిర్వహించిన అధికారుల నిర్లక్ష్యం కారణంగానే దరఖాస్తులు మిస్ అవుతున్న సంఘటనలు జరుగుతున్నాయని వారు ఆరోపించారు. దరఖాస్తులు మిస్ అవుతున్న విషయమై డిప్యూటీ తహసీల్దార్ మంజులను సంప్రదించగా, ఆమె నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారని తెలిపారు. దరఖాస్తులు మిస్ కావడం సహజమని, సర్టిఫికెట్లు కావాలంటే మళ్లీ దరఖాస్తులు చేసుకోవాలని చెప్పారని తెలిపారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి దరఖాస్తుదారుల పిటీషన్లు మిస్ కాకుండా చూడాలని, ప్రజలకు, విద్యార్థులకు ఇబ్బందులకు కలుగకుండా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ , జిల్లా కలెక్టర్ లను కోరారు.

సీపీఐ మండల కార్యదర్శిగా మహేందర్

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

సీపీఐ యాదగిరి గుట్ట మండల నూతన కార్యదర్శిగా మండలంలోని చిన్న కందుకూరు ఉప సర్పంచ్ కల్లేపల్లి మహేందర్ ను ఎన్నుకున్నారు.శనివారం ఆ పార్టీ సమావేశం పేరబోయిన బంగారు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలలో ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయాలన్నారు.ఈ సమావేశంలో ఆ పార్టీజిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ,కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ ,బండి జంగమ్మ చెక్క వెంకటేష్ మండల సహాయ కార్యదర్శి పేరపోయిన మహేందర్ ,ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు కోఆప్షన్ సభ్యులు పేరమైన పెంటయ్య నాయకుల పుష్ప భాగ్యమ్మ మునుకుంట్ల నర్సమ్మ గుండ్లపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ఘన సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా ఆయన నివాసం వద్ద కలిశారు. ప్రభుత్వ విప్ వచ్చిన సందర్భంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఆలేరు పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ అధ్యక్షుడు ముదిగొండ శ్రీకాంత్, పట్టణ కాంగ్రెస్ ఓబీసీ అధ్యక్షుడు, పోరాళ్ల సతీష్,యూత్ కాంగ్రెస్ ఆలేరు అసెంబ్లీ ఉపాధ్యక్షుడు పల్లె సంతోష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మన్నే సంతోష్, మైల వెంకటేష్, మోరిగాడి రాము, శంకర్ పాల్గొన్నారు.



ఆలేరుటౌన్



బొమ్మలరామారం

తుర్కపల్లి : ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను



తుర్కపల్లి

ప్రభుత్వ విప్ గా ప్రభుత్వం ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు శనివారం ఆయన్ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్ రెడ్డి, సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అంబటి చెన్న కిష్టయ్య లు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు చెందిన బీర్ల ఐలయ్యకు ప్రభుత్వం ప్రభుత్వ విప్ ఇవ్వడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ అనుభవ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు పెండెం రవి, సైదాపురం ఉపసర్పంచ్ దుంబాల వెంకటరెడ్డి, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్టరూరల్ : హైదరాబాద్ అసెంబ్లీ ఆవరణలో శనివారం, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రభుత్వ విప్ గా నియామకం పొందినందుకు పీఏసీఎస్ డైరెక్టర్ గడ్డమీది శ్రీనివాస్ గౌడ్ కలిసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల నాయకుడు బీర్ల ఐలయ్య ఇంకా ఉన్నత పదవులు ఎన్నో అందుకోవాలని ఆకాంక్షించారు.

బొమ్మలరామారం : ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను ప్రభుత్వ విప్ గా ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు శనివారం ఆయన్ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ రాంపల్లి మహేష్ గౌడ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు చెందిన బీర్ల ఐలయ్యకు ప్రభుత్వ విప్ ఇవ్వడం పట్ల ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పైలట్ రాజేష్, భగవంతు రెడ్డి,బెత్తల శ్రీనివాస్, ప్రేమ్ కుమార్ రెడ్డి సాయికుమార్,తదితరులు పాల్గొన్నారు.

రాజపేట :ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ను శనివారం సీపీఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బీసీల ముద్దుబిడ్డ ఐలయ్యకు ప్రభుత్వ విప్ రావడం శుభపరిణామమని, ఆయన్ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి మూల పోచయ్య, అసిస్టెంట్ సెక్రటరీ ఎంజాయ్ హేమలత, ఆదినారాయణ ,ఒగ్గు కనకయ్య, మూల హరినాథ్ పాల్గొన్నారు.

అరాచకం సృష్టిస్తామనుకుంటున్నారా

- కాంగ్రెస్ జిల్లా నాయకులు గంగుల వెంకట రాజా రెడ్డి

నవతెలంగాణ-రామన్నపేట

గెలుపు, ఓటములను జీర్ణించుకోవాలి, మంచి పనులు చేస్తూ, మంచి ప్రవర్తనతో ప్రజలకు దగ్గరై ప్రజా అభిమానం పెంపొందించుకోవాలి, కానీ ఇలాంటి సంఘటనలతో గ్రామాలలో అరాచకం అశాంతి సృష్టిద్దామను కుంటున్నారా అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట రాజారెడ్డి ప్రశ్నించారు. శనివారం మండలంలోని లక్ష్మాపురం గ్రామంలో దుండగులు దగ్ధం చేసిన ద్విచక్ర వాహనాన్ని పరిశీలించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల కృష్ణ గౌడ్ ను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయంగా కృష్ణ గౌడ్ ను ఎదుర్కోలేకనే ఇలాంటి విధ్వంసాలకు, అరాచకాలకు పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు. నాయకుల ఆస్తులకు నష్టం కలిగించడం దుర్మార్గంమైన చర్యన్నారు. బైక్ తగలబెట్టిన దుండగులను వెంటనే గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట సర్పంచ్ ఫోరమ్ ల అధ్యక్షుడు గుత్తా నరసింహారెడ్డి, మాజీ సర్పంచి ఆకవరపు మధుబాబు, నాయకులు గోదాసు పృథ్వీరాజ్, సాల్వేరు లింగం, విజయ్ భాస్కర్, నోముల ప్రవీణ్ కుమార్, బట్టే సంతోష్, తదితరులు ఉన్నారు.



దేవాదాయ శాఖ ఈవో చర్యలు తీసుకోవాలని వినతి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

జిల్లా కేంద్రంలో ఉన్న దేవాలయాలలో జరిగిన అవినీతి పైన, దేవాదాయ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దర్గాయి హరి ప్రసాద్, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పడిగెల ప్రదీప్ ఆధ్వర్యంలో శనివారం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఉన్న దేవాదాయ శాఖ ఈవో నరేందర్ రెడ్డి గత కొన్ని సంవత్సరాలుగా ఉద్యోగరీత ఇక్కడనే కొనసాగుతూ అనేక అక్రమాలు పాల్పడుతునానరన్నారు. ఈవో నరేందర్ రెడ్డి అక్రమాల పై విచారణ జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు వడిచర్ల శరత్ యాదవ్, దాసరి మధు, నరేష్, శ్రీధర్, మల్లేష్ పాల్గొన్నారు.

లా సెక్రెటరీని కలిసిన నాగారం అంజయ్య

నవతెలంగాణ-భువనగిరి



లా సెక్రెటరీ శ్రీరేంధ్ల తిరుపతిని బార్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రభుత్వ న్యాయవాది నాగారం అంజయ్య శనివారం బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఆయన పలుఅంశాల ను ప్రస్తావించారు. భువనగిరి జిల్లా కోర్టులో వసతులు మరియు కోర్టు భవన నిర్మాణం కోసము బడ్జెట్ కేటాయింపులపై కావలసిన వస్తువుల గురించి లాస్ సెక్రెటరీ కి వినతిపత్రం ఇచ్చినారు. లా సెక్రెటరీ వెంటనే స్పందించి భువనగిరి జిల్లా కోర్టుకి త్వరలోనే ఎన్ని సౌకర్యాలు కల్పిస్తామని అట్టి విషయాన్ని న్యాయశాఖ మంత్రిగా దృష్టికి ,గౌరవ ముఖ్యమంత్రిగా దృష్టికి తీసుకెళ్లి తొందరగా పరిష్కారం అయ్యేటట్టు చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు భైరపాక జయకర్, వీరదాసు వెంకటరత్నం సుభాష్ పాల్గొన్నారు..

క్రీడల్లో పాల్గొనే హక్కు వికలాంగులకు ఉంది

- మహిళా శిశు, వికలాంగుల వయోవృద్ధుల సంక్షేమ జిల్లా అధికారి అన్నపూర్ణ

నవతెలంగాణ-భువనగిరి



క్రీడల్లో వికలాంగులు పాల్గొనే హక్కును ప్రభుత్వం కల్పిస్తుందని మహిళా శిశు, వికలాంగుల వయోవృద్ధుల సంక్షేమ జిల్లా అధికారి అన్నపూర్ణ అన్నారు. న్నారు. శనివారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని స్పోర్ట్స్ మీట్ లో భాగంగా శనివారం 10 నుండి 16 సంవత్సరాల లోపు పిల్లలకు (బాలురు, బాలికలు),17 నుండి 35 సంవత్సరముల పైబడిన స్త్రీ, పురుష వికలాంగుకలురన్నింగ్, చెస్, క్యారమ్స్, షాట్‌పుట్ మొదలైన ఆటల పోటీలను భువనగిరి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో క్రీడాపోటీలను ఆమె జెండా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైకల్యం గల వ్యక్తులందరిలో దాగివున్న ప్రతిభను సామర్థ్యాన్ని వెలికి తీయడానికి క్రీడలు సహకరిస్తాయన్నారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్ కుమార్ మాట్లాడుతూ ఆటలు ఆడటం వల్ల మానసికోల్లాసాన్ని పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్వరాజ్యం రేఖల (సీడీపీఓ) భువనగిరి, కార్యాలయ సూపరింటెండెంట్ జి. శశికళ, కార్యాలయం 12 మంది పీఈటీలు పాల్గొన్నారు.

కుట్టు మిషన్ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

నవతెలంగాణ-రామన్నపేట

మహిళలు కుట్టు మిషన్ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకుని, ఉపాధి అవకాశాలను మెరుగుపరచుకోవాలని పల్లివాడ గ్రామ సర్పంచ్ కడమంచి సంధ్యా స్వామి సూచించారు. శనివారం మండలంలోని పందివాడ గ్రామంలో నేషనల్ అకాడమీ కన్స్ట్రక్షన్ (ఎన్ఏసి) ఆధ్వర్యంలో మహిళా కుట్టు మిషిన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ కడమంచి సంధ్యా స్వామి మహిళలకు టిషర్స్,టైలర్ కు సంబంధించిన వివిధ వస్తువులతో పాటు స్టేషనరీలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామ నాయకులు దండిగా అంజయ్య, వార్డు సభ్యులు ఉమారాణి, న్యాక్ (సిజీఎస్) డెమో ఏనుగు నవ్య, మహిళలు పాల్గొన్నారు.



మాజీ సర్పంచ్ మహేందర్ గౌడ్‌కు పరామర్శ

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం మాజీ సర్పంచ్ వర్కాల మహేందర్ గౌడ్ తల్లి వర్కాల మణెమ్మ అనారోగ్యంతో మరణించడంతో భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు పీఎం విశ్వకర్మ యోజన రాష్ట్ర కన్వీనర్ బూర నర్సయ్యగౌడ్ శుక్రవారం పార్థివ దేహానికి పూలమాలలు వేసి అంత్యక్రియలో పాల్గొన్నారు.అనంతరం వర్కాల మహేందర్ గౌడ్ ను పరామర్శించి మనో ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వరకాంతం జంగారెడ్డి,సర్పంచ్ కళ్లెం శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ సురుగు రాజమ్మమాజీ ఎంపిటిసి మల్కాపురం నరసింహ,మునగాల రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బైకాని వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే వేముల

నవతెలంగాణ-రామన్నపేట



మండల కేంద్రంలోని ఏపీ గార్డెన్స్ లో నిర్వహించిన మండలంలోని పల్లివాడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బైకాని స్వామి కుతురు వివాహ వేడుకల్లో శనివారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని నూతన వధువు వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగుల వెంకట రాజారెడ్డి, సర్పంచులు గుత్తా నరసింహారెడ్డి, కడమంచి సంధ్య స్వామి, చిల్లర కైలాసం, ఎంపిటిసి మాడూరి జ్యోతి రామచంద్రర్ రావు, నాయకులు బత్తుల కృష్ణ గౌడ్, మేకల మల్లేశం, మేడి మల్లయ్య, నాగులంచ నరేశ్, నాంపల్లి నర్సింహ్మ, మహేశ్, లింగస్వామి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప పడిపూజ

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణ హనుమాన్ వాడ లో అయ్యప్ప స్వామి పడిపూజ కు చెందిన బండి బాలు స్వామి , వేముల కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప పాడి పూజ లో బి ఆర్ ఎస్ నాయకులు కుతాడి సురేష్, యట కుమార్,వేముల శంకర్,మహిళ లు , అయ్యప్ప స్వామి దీక్ష భక్తులు పాల్గొన్నారు.

21న ఢిల్లీలో మహాధర్నాకు తలిరండి

నవతెలంగాణ-భువనగిరి

డిసెంబర్ 21న ఢిల్లీలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ కోసం నిర్వహించే జయప్రదం చేయాలని టీఎస్ ఎంఆర్పీఎస్ నాయకులు చిలకమర్రి గణేష్ విజ్ఞప్తి చేశారు శనివారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి మహాధర్న కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగ మాదిగ ఉపకులాల్లో చెరికాళ్ళ కోరిక ఎస్సీ వర్గీకరణ సాధించాలని అందుకోసం నిర్వహించే ధర్నాల విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యాక్రమంలో నియోజవర్గ నాయకులు చింతల శంకర్, గడ్డం అంజయ కొండమడుగు రాములు . చిలువేచిలువేరు జంగమ్మ మాదిగ, ముడుగు సీతారాములు మాదిగ. బిలువేరు అశోక, రాలయ్య, బోడు కిషన్, రమేష్, శ్రీనువాస్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
4
ఆదివారం డిసెంబర్ 17, 2023 www.navatelangana.com

అన్ని గ్రామాల్లోనూ వైద్య సేవలు మెరుగుపరచండి

నవతెలంగాణ-నకిరేకల్



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాలలో వైద్య సేవలను మెరుగుపరచాలని ఎంపీపీ బాచుపల్లి శ్రీదేవి గంగాధరరావు పేర్కొన్నారు. శనివారం మండలంలోని ఒగోడు గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంపీపీ అధ్యక్షతన జనారోగ్య కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. అనంతరం అధికారులు, ఆరోగ్య సిబ్బంది పనితీరుపై సమీక్షించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో కె రమేష్ దీన్ దయాల్, మెడికల్ ఆఫీసర్ యోగ్యశ్రీ, హెచ్ఈఓ రాపోలు రవి, నరసింహ చారి, గ్రామ సర్పంచ్ అబ్బ గోని విజయలక్ష్మి శ్రీనివాస్, ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో విద్యార్థి నాయకుల ఎన్నికలు

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాల పట్టణంలోని స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో శనివారం విద్యార్థి నాయకుల ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలు మూడవ తరగతి నుండి 9వ తరగతి వరకు, తరగతి నాయకులను, పాఠశాల నాయకుని ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల ఫలితాలు 18వ తేదీ సోమవారం వెల్లడిస్తామని పాఠశాల ప్రిన్సిపల్ బొడ్డు యాదగిరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎన్నికల వల్ల విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవడానికి ఉపయోగపడతాయని అన్నారు.

జీపీ కార్మికులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలి

● రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు సుధాకర్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు సుధాకర్ ప్రభుత్వాన్ని కోరారు. గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయు) నల్గొండ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక దొడ్డి కొమరయ్య భవన్‌లో పి వినోద్ కుమార్ అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ మేనిఫెస్టోలో గ్రామపంచాయతీ కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తామని, కనీస వేతనం అమలు చేస్తామని ఇతర సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకుంటామని ఇచ్చిన హామీ మేరకు కార్మికులందరూ ఎంతో ఆశతో కాంగ్రెస్‌కు ఓటు వేశారని ఆ విశ్వాసంతోనే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వ హాయంలో తమ న్యాయమైన డిమాండ్ల సాధనకోసం సమ్మె చేస్తున్నప్పుడు ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క మా పోరాటానికి మద్దతు తెలిపి మేము అధికారంలోకి వస్తే అన్ని సమస్యలు పరిష్కారం చేస్తామని చెప్పారని గుర్తు చేశారు. యూనియన్ జిల్లా కార్యదర్శి చినపాక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో అనేక పంచాయతీలలో ఏడు, ఎనిమిది నెలలుగా వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని దీనితో కార్మికుల అర్ధాలతో అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను చూస్తున్న బడ్జెట్ను వేతనాలకు ఇవ్వకుండా సర్పంచులు, కార్యదర్శులు కుమ్మక్కై లక్షలకు లక్షలు డ్రా చేస్తూ కార్మికులను మాత్రం పస్తులతో పనిచేస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా నాయకులు ఎన్. నరసింహ, గండమల్ల ఆశీర్వాదం, పి సర్వయ్య, జిల్లా విజయ్, ఎండీ జహీర్, సైదులు, కె మంగారెడ్డి, వి ప్రభాకర్, బాలమ్మ, జ్యోతి, నాంపల్లి నరేష్, ఆర్ రమేష్, ఏసోబు తదితరులు పాల్గొన్నారు.



సుస్థిర భవిష్యత్తు కోసం ఉద్యమాన్ని నడిపించాలి

● ఎన్ఐటీ ప్రిన్సిపాల్ ఆచార్య డివి రెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

సుస్థిర భవిష్యత్తు కోసం పర్యావరణాన్ని ప్రదర్శించడానికి విద్యార్థులు ఉద్యమాన్ని నడిపించాలని బెంగళూరు ఎన్ఐటి ప్రిన్సిపాల్ ఆచార్య డివి రెడ్డి పేర్కొన్నారు శనివారం ఎంజీయూ సోషల్ వర్క్ శాఖ , కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో 'సుస్థిర భవిష్యత్తు కోసం పర్యావరణ కార్యాచరణ' అంశంపై ఒకరోజు సెమినార్ నిర్వహించారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ కె .అరుణప్రియ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రధాన వక్త ఆచార్య డివి రెడ్డి ప్రిన్సిపాల్ మౌలిక సదుపాయాలు పర్యావరణం పై ప్రభావం అంశంపై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణహితమైన మౌలిక వసతుల రూపకల్పనకు మరిన్ని ప్రయోగాలు జరగాల్సిన అవసరం ఉంది అన్నారు. మౌలిక సదుపాయాల రూప కల్పన దేశగతిని ప్రగతిని నిర్దేశిస్తున్నప్పటికీ పర్యావరణం ని హాని సైతం అదే స్థాయిలో కారకంగా మారుతున్న సత్యాన్ని గ్రహించాలని అన్నారు. ఈ రంగంలో మెరుగైన పరిశోధనలు జరగాల్సిన అవసరముందని అన్నారు. కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ ప్రతినిధి ఉమామహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి లోకం ఈ ఉద్యమాన్ని ముందుకు నడపాలని సూచించారు. స్థానిక పర్యావరణ వేత్త ఉద్యమకారుడు మిట్టపల్లి సురేష్ మాట్లాడుతూ పర్యావరణహితమైన జీవనశైలిఅలవర్చుకోవాలని సూచించారు. పర్యావరణహితమైన వస్తువులను వాడటం ప్రోత్సహించడం, నిరాకరించటం అవసరమన్నారు. విశ్వవిద్యాలయలలో అటువంటి మార్పులకు వేదికలై సమాజానికి ఒక దిక్సూచిగా మారాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోషల్ వర్క్ హెడ్ డా నవీన్ కుమార్, డా శ్యాంసుందర్, నవీన్ కుమార్, సైదిరెడ్డి వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



తెలంగాణ అడ్వకేట్ జనరల్‌కు సన్మానం

నవతెలంగాణ-పెద్దవూర



పెద్దవూర మండలం పినవూర గ్రామానికి చెందిన తేరా రజినీకాంత్ రెడ్డిని తెలంగాణ ప్రభుత్వ అదనపు అడ్వకేట్ జనరల్ (ఏజీ)గా ప్రభుత్వం నియమించింది. రజినీకాంత్‌రెడ్డి గతంలో కాంగ్రెస్ తరపున పలు కేసులు వాదించి అదనపు అడ్వకేట్ వారికి న్యాయం చేశారు. అందులో భాగంగా ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి, మల్లురవి వ్యక్తిగత కేసులను సైతం వాదించారు. అదనపు అడ్వకేట్ జనరల్‌గా ప్రభుత్వం నియమించిడం పట్ల సాగర్ నియోజకవర్గం ప్రజలు, ముఖ్యంగా పెదవూర, పినవూర గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే శనివారం మండలకేంద్రంలోని కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్‌లోని రజినీకాంత్ కార్యాలయంలో ఘనసన్మానం చేశారు. సన్మానం చేసిన వారిలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు పబ్బు యాదగిరి గౌడ్, మిట్టపల్లి కిరణ్‌కుమార్, నడ్డి ఆంజనేయులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఊరే వెంకన్న కత్తి విజయరెడ్డి ఉన్నారు.

పలువురికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నాంపల్లి



మండలంలోని గట్లమల్లేపల్లి గ్రామానికి చెందిన సుదనబోయిన దశరథ(30) శనివారం రాత్రి అకస్మాత్తుగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి మృతుని నివాసానికి వెళ్లి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబసభ్యులను ఓదార్చారు. అంత్యక్రియల నిమిత్తం పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అదే గ్రామంలో వారం రోజుల కింద మృతి చెందిన చిలువేరు లక్ష్మమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా పసునూరు గ్రామంలో మృతి చెందిన ఆకారం ముత్తమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఎస్‌కె అబ్బాస్, కాంగ్రెస్‌మండల మైనారిటీ నాయకులు ఎస్.కె జాని, పసునూరు గ్రామ వార్డు సభ్యులు సైదిరెడ్డి, గజ్జల సైదులు, శివ, భాస్కర్, లచ్చయ్య, రవి, రామయ్య కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ కనబరచండి



నవతెలంగాణ-నకిరేకల్

పాఠశాల నుండి వచ్చిన పిల్లలను తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంపీపీ బచుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు పేర్కొన్నారు. శనివారం మండలంలోని మంగళపల్లి గ్రామంలో 10వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు వారిని ఉదయం ఐదు గంటలకు నిద్రలేపి చదివించాలన్నారు. పదవ తరగతిలో మంచి మెరిట్ మార్కులు సాధిస్తే వారి భవిష్యత్తు బాగుంటుందని పేర్కొన్నారు. పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బిజిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. నిరుపేద విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం ఆర్థిక సహకారం అందిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ఆటో డ్రైవర్ల నిరసన ప్రదర్శన

నవతెలంగాణ - నార్కట్ పల్లి

మండల కేంద్రంలో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు శనివారం నిరసన ప్రదర్శన నిర్వహించి ధర్నా చేశారు. ఉచిత బస్సు సౌకర్యం వల్ల ఉపాధి కోల్పోతున్న ఆటో కార్మికులకు న్యాయం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు.. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు. బింగి జానయ్య మాట్లాడుతూ మండలంలో 1600 పైగా ఆటోలు ఉన్నాయి. ఉచిత బస్సు సౌకర్యం వల్ల ఉపాధి కోల్పోతున్నారు. అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వాకటి మారయ్య,దండు ఎల్లయ్య, అదిమల్ల రాములు, కమ్మంపాటి పరమేశం. బోఎస్-వీరాంజనేయులు, జిల్లా సత్యనారాయణ, . .కమ్మంపాటి శంకర్, వరికుప్పల వెంకన్న, చెరుకు పిల్లల్లి గోపి, కర్నాటి గణేష్, సిరిపంగి రాజీవ్ గాంధీ, చింత చిరంజీవి . బుర్రి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

దివిస్ లేబొరేటరీస్ వారిచే విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాల మండలంలోని గుండ్రంపల్లి గ్రామంలో మండల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం దివిస్ లేబరేటరీస్ లిమిటెడ్ కంపెనీ వారు విద్యార్థినీ విద్యార్థులకు 2,98,552 విలువగల స్కూల్ బ్యాగులు, పాదరక్షలు గ్రామ సర్పంచ్ ఆర్ పుష్ప నరసింహ చేతుల మీదుగా అందజేశారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ దివిస్ వారు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి విద్యాభివృద్ధికి, గ్రామాభివృద్ధికి ఎంతగానో తోడ్పాటు అందిస్తున్నారని అన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకొని గ్రామానికి మంచి పేరు తేవాలని అన్నారు ఈ కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు కె అంజిరెడ్డి మండల పరిషత్ ప్రధానోపాధ్యాయులు జి వెంకట్ రెడ్డి, ఎస్ఎంసి చైర్మన్లు బి నరసింహ ,బి మధుసూదన్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు దివిస్ సి ఎస్ ఆర్ ఇన్చార్జ్ వల్లూరి వెంకటరాజు, ఎస్ సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలు మనోధైర్యం కోల్పోవద్దు

● చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-నకిరేకల్



టిఆర్ఎస్ కార్యకర్తలు మనోధైర్యం కోల్పోవద్దని జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కోరారు. శనివారం స్థానిక సువర్ణ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఆ పార్టీ నియోజకవర్గస్థాయి ప్రజాప్రతినిదులు, ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చిరుమర్తి మాట్లాడుతూ కార్యకర్తలు అంతా సమిష్టిగా ఉండి పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలన్నారు. ప్రజలను చైతన్యం చేయాలని సూచించారు. ఎప్పటిలాగే కార్యకర్తలకు, పార్టీ శ్రేణులకు ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. ఏ సమస్య వచ్చినా ఎప్పటిలాగే తనను సంప్రదించాలన్నారు వచ్చే స్థానిక సంస్థలు, పార్లమెంట్ ఎన్నికలలో పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, రాష్ట్ర నాయకులు నలగాటి ప్రసన్న రాజ్, జడ్పీటిసి మాద ధనలక్ష్మి నగేష్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ పల్ రెడ్డి మహేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్ తదితరులున్నారు.



నైపుణ్యాన్ని ప్రదర్శించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

మినా మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం క్రాఫ్ట్- నైపుణ్యత, సృజనాత్మకత అనే అంశంపై ప్రముఖ గిన్నిస్ బుక్ అఫ్ వరల్డ్ రికార్డ్ సాధించి సిహెచ్ సందీప్‌రెడ్డిచే స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మనిషిలో దాగి ఉన్న ఆలోచనలను , నైపుణ్యాలను బయట సమాజానికి పరిచయం చేయాలన్నారు. ప్రతి మనిషికి ఏదో ఒక సామర్థ్యం ఉంటుందని దానిని కష్టంతో కాకుండా ఇష్టం తోటి అధ్యయనం చేయుటం వల్ల కొత్త కొత్త ఆవిష్కరణలు చేయవచ్చున్నారు. విద్యార్థినులకు ప్రాయోగికంగా నిరుపయోగమైన పేపర్, వివిధ వస్తువులను ఉపయోగించి అందమైన అలంకరణ సాధారణమైన పరికరాలను తక్కువ ఖర్చుతో ఎలా తయారు చేయాలో, సూచనలు ఇస్తూ తన శిక్షణ ద్వారా నేర్పించారు. కళాశాల చైర్మన్ ఎండి మహమ్మద్ అలీ మాట్లాడుతూ రోజువారి చదువులతో పాటు మేధాశక్తిని పెంచేటువంటి ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం వలన విద్యార్థినిలో ఉన్నటువంటి టాలెంట్ బయటికి వస్తుందన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతో అవసరం అన్నారు .ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ షహలాబూతుల్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ వాణి, సుబ్బరాయుడు వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రిలో అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో దూదిమెట్ల మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో 200 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమనగంటి వికాస్ రెడ్డి, పోలోజు ఉమాశంకర్, బోయ సైదులు, అలెక్స్ రాజు, భాష, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభాపాటవాలను వెలికితీసేందుకు క్విజ్ పోటీలు



నవతెలంగాణ-పెద్దవూర

విద్యార్థుల్లో దాగున్న ప్రతిభాపాటవాలను వెలికితీసేందుకు క్విజ్ పోటీలు ఎంతగానో దోహదపడతాయని పాఠశాల ప్రిన్సిపాల్ నడ్డి ఆంజనేయులు పేర్కొన్నారు. శనివారం పాఠశాల లో 6నుంచి 10 వతరగతి విద్యార్థులకు మూడవ శనివారం క్విజ్ పోటీలు నిర్వహించి మాట్లాడారు. విద్యార్థుల మేథస్సును గుర్తించేందుకు క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ పోటీల ద్వారా విద్యార్థులకు సమయ పాలనపై సరైన స్పష్టత వస్తుందన్నారు. సామాజిక బాధ్యతలో భాగంగా విద్యారంగ అభివృద్ధికి గెలుపొందినవిద్యార్థులకు ప్రోత్సాహకాలు బహుమతులు అందించుటకు పాటు క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. అదే విదంగా ప్రతి విద్యార్థులకు క్విజ్‌తో పాటు వ్యాసరచన, పాటలు, ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు పంపిణి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో క్విజ్ మాస్టర్ శ్రీ లక్ష్మి, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రామేజ, వెంకన్న, శంకర్, రాణి, శివలీల, నవ్య, పుష్ప, ఉషారాణి, శిరీష, మౌనిక, లలిత, లావణ్య, అపర్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఓటరు నమోదు పై అవగాహన కల్పించాలి

నవతెలంగాణ-మర్రిగూడ



సమాజంలోని ప్రతి వ్యక్తి తమ వంతు బాధ్యతగా 18 ఏండ్లు నిండిన ప్రతి పౌరుడికి ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలని తహసీల్దార్ బక్క శ్రీనివాసులు అన్నారు.శనివారం కలెక్టర్ ఆదేశాల మేరకు తహసీల్దార్ కార్యాలయంలో మండలంలోని వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులతో సమావేశం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలోని1-1-2024 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తి ఓటరుగా నమోదు చేసుకోవాలని దీనికి ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ తారకరామన్,ఆర్ ఐ బషీర్,సీనియర్ అసిస్టెంట్ శ్రీనునాయక్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దం నరసింహగౌడ్,టిడిపి రాష్ట్ర నాయకులు పగడాల లింగయ్య,నక్క తిరుపతయ్య,కొట్టం శ్రీనివాస్,బిజెపి మండల నాయకులు పగిళ్ల లింగస్వామి పాల్గొన్నారు.

ఓట్లను ఒకే బూతులో ఉండేలా చేర్చాలి

నవతెలంగాణ-చండూరు



నూతనంగా ఏర్పడ్డ గట్టుపల్ మండల కేంద్రంలోని ఒక బూత్ ఓట్లు చూసుకుంటే నాలుగు బూతులలో ఒకే కుటుంబం పేర్లు ఉన్నాయని, దీనివల్ల ఎన్నికల సమయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి అని గట్టుప్పల్ మాజీ సర్పంచ్ నామని జగన్నాథం తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు ఎన్నికల సమయంలో ఓటర్లు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పోటీ చేసే అభ్యర్థులు సైతం ఇబ్బందులు తప్పడం లేదన్నారు. ఓటరు స్లిప్పులు పంచాలంటే కూడా ఇబ్బందులు తప్పడం లేదన్నారు. సంబంధిత అధికారులు దృష్టి సారించి ఒకే బూతు ఓటర్లు అదే బూతులో ఉండేలా చూడాలని, వేరువేరు బూతులలో ఓటర్లు పేర్లు ఉండకుంట చూడాలని అధికారులను కోరారు.

'బోడె రామచంద్రం యాదవ్‌ను అరెస్టు చేయడం సిగ్గుచేటు'

నవతెలంగాణ-చండూరు



భారత చైతన్య యువజన పార్టీ ఆధ్వర్యంలో పుంగనూరులో నిర్వహించే "రైతు భేరిసభ" ను నిర్వీర్యం చేయటం కోసం బీసీవై పార్టీ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు బోడె రామచంద్రం యాదవ్ ని బలవంతంగా పోలీస్ బాలగాలతో గృహ నిర్బంధం చేయడం సిగ్గుచేటని ఆ పార్టీ మునుగోడు నియోజకవర్గం ఇన్‌చార్జి అచ్చన శ్రీనివాసులు అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు పార్టీ అధ్యక్షులు కుటుంబ సభ్యులను గుడికి పూజకు వెళ్లకుండా నిరాకరించడం, పిల్లలను స్కూల్ నుండి ఇంటికి రాకుండా ఆపడం, ఇంటికి మంచి నీళ్ల రాకుండా ఆపడం, మహిళా సోదరిమనులను అర్ధరాత్రి వరకు పోలీస్ స్టేషన్‌లో నిర్బందించటం వంటి చర్యలు చూస్తుంటే, అక్కడ పాలక వర్గం యొక్క పిరికిపంద చర్యగా అభివర్ణించక తప్పదన్నారు. ఈ విధానాన్ని తీవ్రగా ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పదవులు ఎవరికీ శాశ్వతం కాదు, ప్రతి ఒక్కరికి ఒక అవకాశం వస్తుంది.ప్రజలు మీకు త్వరలో బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయని గుర్తుంచుకోవాలన్నారు.

దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



నార్కట్‌పల్లి మండలం ఎల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన రేగట్టె కృష్ణారెడ్డి కుమార్తె వివాహానికి శనివారం.నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

మున్సిపల్ చైర్మెన్‌కు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాల మున్సి పాలిటీ పరిధి లోనీ ఎనిమిం డ వ వార్డులో రైల్ వే ట్రాక్ ఉరుమడ్ల , నేరడ ఎక్స్ రోడ్ లో ఉన్న కేఎస్ఆర్ వెంచర్ లో ఇండ్లు కట్టుకున్న వారికి నీళ్ల సౌకర్యం లేక కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనె నీళ్ల ఇబ్బంధులు లేకుండా తక్షణ చైర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ,మున్సిపల్ కమిషనర్ రామ్ దుర్గారెడ్డి కి వినతి పత్రం అందజేశారు .ఈ కార్యక్రమంలో బీజేపీజిల్లా అధికార ప్రతినిధి చికిలం మెట్ల అశోక్ , జిట్ట బొందయ్య, శేపూరి యాదయ్య, కాలనీవాసులు మిర్యాల అశోక్, రమేశ్,జాని, భరత్, యాదగిరి,వెంకన్న తదితరులు పాల్గొన్నారు .

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ రీజియన్
ఆదివారం | డిసెంబర్ 17 , 2023 | www.navatelangana.com

మున్సిపల్‌చైర్మెన్‌పై అవిశ్వాసం పెట్టిన కౌన్సిలర్లు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

నేరేడుచర్ల మున్సిపాలిటీ చైర్మెన్ చందమల్ల జయబాబుపై అదే మున్సిపాలిటీకి చెందిన 10మంది కౌన్సిలర్లు చైర్మెన్‌పై అవిశ్వాస తీర్మానపత్రాన్ని శనివారం కలెక్టర్ ఎస్.వెంకట్రావ్‌కు అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ అట్టి అవిశ్వాసప్రతిని పరిశీలన చేసి తదుపరి సంబంధిత మున్సిపల్ కమిషనర్ కి పంపిస్తూ కౌన్సిలర్ల సంతకాలు పరిశీలన అనంతరం మున్సిపల్ చట్టంలోని నిబంధనల మేరకు తదుపరి చర్యలకై హుజూర్‌నగర్ నియోజక రెవెన్యూ డివిజనల్ అధికారికి సూచించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కె.వెంకట్‌రెడ్డి, బి.జితేందర్‌రెడ్డి, బి.ప్రకాష్, ఆర్.నాగయ్య, వి.నాగమణి, ఎన్.సుగుణ, సరిత, కె.సరిత, కె.సులోచన, బి.లలిత తదితరులు పాల్గొన్నారు.



కాల్వలకు మరమ్మతులు చేయించిన మున్సిపల్ కమిషనర్

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని తెలంగాణ చౌరస్తా సమీపంలో మోత్కూర్ రోడ్డు మురికి కాల్వలో పేరుకుపోయిన పూడిక తీత పనులను మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్ చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని రోజులుగా మోత్కూర్ రోడ్డు సమీపంలో కాలువలు పూడిపోయి నీరు రోడ్డు మీద ప్రవహిస్తున్నందున ప్రజలు ప్రయాణికులకు ఇబ్బంది కలగవద్దనే ఉద్దేశంతో మున్సిపల్ ఆధ్వర్యంలో కాల్వలను జేసీబీ సహాయంతో శుభ్రం చేయిస్తూ పూడిక తీయిస్తున్నామని చెప్పారు. మున్సిపల్ పరిధిలో ఏవైనా సమస్యలు ఉంటే ప్రజలు తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించండి సారూ..!

- ఉచిత ప్రయాణ ప్రయోజనాలు అంతంత మాత్రమే
- గ్రామాలకు కొరబడిన 'పల్లె వెలుగు'లు

నవతెలంగాణ-నకిరేకల్

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత ప్రయాణం పథకాన్ని ప్రారంభించారు ఈ పథకం ప్రయోజనాలు నకిరేకల్ మండలంలోని ఏ ఒక్కరికి అందడం లేదు. ఎందుకంటే నియోజకవర్గ కేంద్రంగా ఉన్న నకిరేకల్ పట్టణం మీదుగా మాత్రమే బస్సులు వెళుతుంటాయి. రోడ్డుకు ఇరువైపులా ఉన్న గ్రామాలకు బస్సు సౌకర్యం లేదు. గతంలో నకిరేకల్ నుండి ఒగోడు, కేతపల్లి మండలంలోని కాసనగోడు గ్రామాలకు బస్సు సౌకర్యం ఉండేది. మరోవైపు శాలిగౌరారం మండలానికి బస్సులు ఉన్నా అది కేవలం ఒక్క కడపర్తి గ్రామానికి మాత్రమే ప్రయోజనం మినహాయించి మండలంలో ఏ ఒక్క గ్రామానికి చెందిన మహిళలు ఉచితంగా ప్రయాణం చేసే అవకాశం లేదు. అదేవిధంగా నల్లగొండ డిపో నుండి తాటికల్ మీదుగా చందుపట్ల, మండలపురం, ఆరెగూడెం గ్రామాలకు బస్సు సౌకర్యం ఉండేది. ప్రస్తుతం బస్సు సౌకర్యం లేకపోవడంతో ఆ ప్రాంత ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇదే విషయంపై మండల పురం గ్రామపంచాయతీ సర్పంచ్ గుడుగుంట్ల లక్ష్మమ్మ శంభయ్య ఆధ్వర్యంలో నల్లగొండ డిపో మేనేజర్ కు రెండు మార్లు వినతిపత్రం అందజేశారు. అయినా బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించలేదు. తిప్పర్తి రోడ్డు నుండి వెళ్లే రహదారిలో చందుపట్ల, మంగళపల్లి, మర్రూరు, మోదిని గూడెం, నరసింహపురం, గోరింకలపల్లి గ్రామాలు ఉన్నాయి. ఈ గ్రామాలకు గతంలో ప్రతి రెండు గంటలకు ఓసారి మిర్యాలగూడ డిపో నుండి మిర్యాలగూడ బస్సు అందుబాటులో ఉండేది. ప్రస్తుతం ఆ బస్సు ను రోజుకు రెండు ట్రిప్పులకు కుదించారు. దీంతో స్థానిక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. నకిరేకల్ నుండి మిర్యాలగూడ కు వెళ్లాలంటే నల్గొండ నుండి చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉంది. ఏదేమైనా నకిరేకల్ మండలంలో ఉచిత ప్రయాణ పథకం విజయవంతం కావాలంటే మండలంలోని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆ దిశగా స్థానిక ప్రజా ప్రతినిధులు పనిచేయాలని కోరుతున్నారు.



బస్సు సౌకర్యాన్ని పునరుద్దరించండి
మండలపురం సర్పంచ్ గుడుగుంట్ల లక్ష్మమ్మ శంబయ్య



నల్లగొండ నుండి వయా తాటికల్ మీదుగా చందుపట్ల మండలాపురం ఆరెగూడెం గ్రామాలకు వచ్చే బస్సు సౌకర్యాన్ని పునరుద్దరించాలి. బస్సు సౌకర్యం లేకపోవడంతో ఈ ప్రాంత ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ బస్సు సౌకర్యాన్ని పునరుద్దరిస్తే నల్లగొండ, తిప్పర్తి, నకిరేకల్ మండలాల వాసులకు ప్రయోజనకరంగా ఉంటుంది.

ట్రిప్పుల సంఖ్యను పెంచండి : టంగుటూరి సైదులు



మిర్యాలగూడ నుండి వయా తిప్పర్తి మీదుగా నకిరేకల్ కు వస్తున్న బస్సును గతంలో మాదిరిగా ప్రతి రెండు గంటలకు ఒకసారి నడిపించాలి. ప్రస్తుతం ఉదయం, సాయంత్రం వేళల్లో మాత్రమే వస్తుంది. ట్రిప్పుల సంఖ్యను పెంచడం వల్ల విద్యార్థులకు, మహిళలకు ప్రయోజనకరంగా ఉంటుంది.

అలరించిన వికాస్ ఫార్మసీ విద్యార్థులు

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

బీఫార్మసీ,డీఫార్మా పూర్తి చేసిన విద్యార్థులందరికీ వేలసంఖ్యలో ఉద్యోగ అవకాశాలు ఇస్తున్నట్లు సిస్టం ఫార్మా ప్రయివేట్ లిమిటెడ్ సీఎస్‌కే బయోకేర్ కంపెనీల సీఈవో జై కృష్ణప్రసాద్ అన్నారు.శనివారం సూర్యాపేట మున్సిపాలిటీపరిధిలోని రాయినిగూడెం సమీపంలో గల వికాస్ కాలేజ్ ఆఫ్ ఫార్మాసిటికల్ సైన్సెస్ నూతన విద్యార్థుల స్వాగత కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ కళాశాలలో మొదట బ్యాచ్ 2004 సంవత్సరంలో చదువుకున్న విద్యార్థిని అని అన్నారు. 20 ఏండ్లలో వికాస్ ఫార్మసి కళాశాల అంతర్జాతీయస్థాయికి ఎదిగిందన్నారు.నాతోటి చదువుకున్న బ్యాచ్, జూనియర్ బ్యాచ్ విద్యార్థులు ఎంతోమంది అమెరికా యూకే దేశాల్లో స్థిరపడ్డారని, పరిశోధనలో ముందంజలో ఉన్నారని తెలిపారు.వికాస్ పరమేష్ కళాశాల విద్యార్థులు ఎంతోమంది కంపెనీలు స్థాపించి వందలాదిమందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని తెలిపారు.రాష్ట్ర ఫార్మసి కళాశాల సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రామదాసు మాట్లాడుతూ. 20 ఏండ్ల నుంచి వికాస్ ఫార్మసి కళాశాల పరిశోధన రంగంలో అగ్రస్థానానికి చేరిందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆడేపు రమేశ్ మాట్లాడుతూ గతేడాది తమ కళాశాలకు న్యాక్ గ్రేడ్ లభించిందన్నారు.అనంతరం బీఫార్మసీ ,డీఫార్మసీ విద్యార్థులు సాంస్కృతికకార్యక్రమాలతో అలరించారు.



గ్రామీణకృషి అనుభవం ఎంతోముఖ్యం

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎస్

గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమం (రావే) లో భాగంగా మల్లారెడ్డి యూనివర్సిటీ, హైదరాబాద్‌కు చెందిన బీఎస్సీ వ్యవసాయ డిగ్రీ కోర్సు విద్యార్థులు గ్రామీణ వ్యవసాయ విధానాలు స్థితిగతులను తెలుసుకొని గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణ కార్యక్రమం ద్వారా అధ్యయనం చేసినట్లు కేవీకేశాస్త్రవేత్త ఎ.నరేష్ తెలిపారు. శనివారం మండలపరిధిలోని కందగట్ల గ్రామంలో నిర్వహించిన గ్రామీణ అవగాహనాసదస్సులో మాట్లాడారు.వ్యవసాయ విద్యార్థులు గ్రామస్తులతో సంభాషించి వారు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి తెలుసుకొని వాటి పరిష్కార మార్గాలను గ్రామ పటం, వెన్ డయాగ్రమ్,పై చార్ట్,చిత్రాల రూపంలో ప్రదర్శించి గ్రామీణ రైతులకు అవగాహన కల్పించినట్లు తెలియజేశారు. గ్రామం యొక్క వనరులను గ్రామ పటం ద్వారా చిత్రీకరించి మరియు గ్రామంలోని రైతుల వర్గీకరణ, జనాభా భౌగోళికప్రాంతం ,నీటి వనరులు, వ్యవసాయ దిగుబడులు, చీడ పీడల నివారణ కు ఆచరిస్తున్న మొదలగు విధానాల అంశాలపై, పై-చార్ట్ లో చిత్రీకరించి రైతులకు అవగాహనా కలిపించారు.ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ శేషమ్మరైతులు సుధాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రమేష్, సురేందర్‌రెడ్డి, రామచంద్రు, మహేష్ యూనివర్సిటీ వ్యవసాయ విద్యార్థులు మహేష్ , అభిలాష్, నాగరామ్, సందీప్, చరన్, ప్రనీత్, సతీష్ పాల్గొన్నారు.



నల్లగొండ మున్సిపాలిటీ పై గండం

- అవిశ్వాసం పెట్టాలని కాంగ్రెస్ నేతలు జాయింట్ కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-నల్లగొండటౌన్

నల్గొండ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డిపై అవిశ్వాస తీర్మానం పె ట్టేందుకు రంగం సిద్ధమవుతోంది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు 9 మంది కౌన్సిలర్లు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్లో చేరారు. దీంతో మున్సిపాలిటీలో కాంగ్రెస్ బలం 27కు చేరింది. దీంతో శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బ గొని రమేష్ గౌడ్ అవిశ్వాస తీర్మానం వెంటనే ప్రవేశపెట్టాలని అదనపు కలెక్టర్కు వినతి పత్రం అందజేశారు. నల్లగొండ మున్సిపాలిలో 48వార్డులు ఉండగా 20 మంది కాంగ్రెస్ నుంచి, 17 మంది బీఆర్ఎస్ నుంచి, ఐదుగురు బీజేపీ నుంచి గెలిచారు. కాంగ్రెస్ కౌన్సిలర్లలో ఒకరు చనిపోతే ఉప ఎన్నిక రాగా.. బీఆర్ఎస్ విజయం సాధించింది. కాంగ్రెస్ నుంచి మరో కౌన్సిలర్ బీఆర్ఎస్లో చేరారు. దీంతో పాలకవర్గం ఎన్నికలప్పుడు ఎమ్మెల్సీల సపోర్ట్ తీసుకొని సైదిరెడ్డి చైర్మన్ అయ్యారు. మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, చైర్మన్ సైదిరెడ్డిపై తిరుగుబాటు చేసిన వైస్ చైర్మెన్ అబ్బగోని రమేశ్ గౌడ్తో సహా పలువురు కౌన్సిలర్లు ఎలక్షన్లకు ముందు ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షం లో కాంగ్రెస్లో చేరారు. మున్సిపల్ యాక్ట్ ప్రకారం పాలకవర్గం పదవీ కాలం మూడేండ్లు దాటితే అవిశ్వాసం పెట్టొచ్చు. వచ్చే ఏడాది జనవరి నాటికి పాలకవర్గం పవర్లోకి వచ్చి నాలుగేండ్లు పూర్తవుతుంది. కాబట్టి త్వరలో అవిశ్వాసం పెట్టేందుకు కాంగ్రెస్ కౌన్సిలర్లు పావులు కదుపుతున్నారు. ఇందులో భాగంగా త్వరలో మున్సిప కౌన్సిల్ భేటీ కానున్నట్లు తెలిసింది. మున్సిపాలిటీలోని అక్రమాలను ఆధారాలతో సహా బయటకు తీస్తామని, అవసరమైతే క్రిమినల్ కేసులు కూడా పెడతామని కాంగ్రెస్ కౌన్సిలర్లు హెచ్చరిస్తున్నారు.



స్వీకరించిన ప్రతి సమస్యను పరిష్కరిస్తాం

- వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసమే విద్యుత్ గ్రీవెన్స్
- సీజీఆర్ఎఫ్ చైర్మెన్ పి.నాగేశ్వర్

నవతెలంగాణ-రామన్నపేట

విద్యుత్ వినియోగదారుల నుండి వచ్చిన దరఖాస్తులను స్వీకరించమని వాటిని డిపార్ట్మెంట్ నియమ, నిబంధనల ప్రకారం పరిశీలించి పరిష్కరిస్తామని సీజీఆర్ఎఫ్ చైర్మెన్ పి.నాగేశ్వర్ తెలిపారు. మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయంలో శనివారం సీజీఆర్ఎఫ్ (కన్స్యూమర్ గ్రీవెన్స్ రెడ్రేసాల్ ఫోరం) హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసమే కన్సూమర్ గ్రీవెన్స్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీజీఆర్ఎఫ్ ఇండిపెండెంట్ మెంబెర్స్ కే వెంకటనరేశ్, ఆర్ రాజేశ్వరీ, డీఈ బి విజయభాస్కర్ రెడ్డి, ఏడీఈ సీహెచ్ నరేష్‌కుమార్ రెడ్డి, ఏఈలు జే నర్సింహ, వి మచ్చెందేర్, ఏటపి శ్రీనివాస్, సబ్ ఇంజనీర్స్ జి సత్యపాల్ రెడ్డి, బి మత్స్యగిరి గౌడ్, లైన్ ఇన్స్పెక్టర్ జి సోమేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

సైబర్‌నేరాల దర్యాప్తులో సైబర్‌సెక్యూరిటీది కీలకపాత్ర

నవతెలంగాణ-కోదాడ రూరల్

సైబర్‌నేరాల దర్యాప్తులో సైబర్ సెక్యూరిటీ పోలీస్ యంత్రాంగం కీలకంగా వ్యవహరిస్తుందని జిల్లా సైబర్ సెక్యూరిటీ డీఎస్పీ శ్రీనివాసరావు అన్నారు. శనివారం పట్టణంలోని కాశీనాథన్ ఫంక్షన్ హాల్లో సైబర్‌నేరాలపై చేపట్టే దర్యాప్తు అంశాలపై పోలీసులకు ఏర్పాటు చేసిన శిక్షణలో ఆయన మాట్లాడారు.స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ తో పక్కా ప్రణాళికతో పోలీసు శాఖ ముందుకు వెళ్లాలని సూచించారు. సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం పెరగడంతో సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయన్నారు. ఎస్పీ రాహుల్‌హెగ్డే ఆదేశాల మేరకు ఈ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు రామలింగారెడ్డి, రామ కృష్ణారెడ్డి, రాము, రాఘవులు, సైబర్ సెక్యూ రిటీ ఇన్‌స్పెక్టర్ రవి,డివిజన్ఎస్ఐలు పాల్గొన్నారు.

టేక్ ఏ డిసిషన్..

- తప్పు చేశారు ..విచారణకు రాలేదు
- జర్నలిస్టు ముసుగులో అంతా అక్రమమే..
- జేసీకి నివేదికలు అందించిన అధికారులు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

జీవో నెంబర్ 59 నీ అడ్డం పెట్టుకొని భూ ఆక్రమణకు పాల్పడిన అక్రమ దారులు శనివారం జిల్లా కలెక్టరేట్లోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో నిర్వహించిన విచారణకు గైర్హాజరయ్యారు. మొదటిసారి విచారణ ఎన్నికల కారణంగా వాయిదా పడింది. అదనపు కలెక్టర్ ఎన్నికల విధుల్లో ఉన్నందున విచారణ జరగలేదు. అక్రమదారులు సూపరింటెండెంట్ వద్ద సంతకాలు చేసి వెనుదిరిగారు. అయితే రెండోసారి విచారణ శనివారం ఉంది. ఈ విచారణకు అక్రమ దారులు హాజరు కాలేదు. అయితే మున్సిపల్, ఇరిగేషన్ శాఖ అధికారులు మాత్రం భూ అక్రమ క్రమబద్దీకరణకు సంబంధించిన నివేదికను అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌కు అందించారు. నోటీసులు అందిన కూడా భూ అక్రమ దారులు విచారణకు హాజరు కాకపోవడంతో అధికారులకు మరోసారి వారు తప్పు చేశారని నిర్ధారించుకున్నట్లు సమాచారం. విషయంపై హౌసింగ్ జర్నలిస్ట్ సొసైటీ జర్నలిస్టులు జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ ను వివరణ కోరగా త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని టేక్ ఏ డిసిషన్ అంటూ బదులు ఇచ్చారు.

అంతా అక్రమ క్రమబద్ధీకరణే...

అధికారులు జేసీ ముందు చెప్పిన వివరాల ప్రకారం కుండ బద్దలు కొట్టినట్లు జర్నలిస్టుల ముసుగులో 59 జీఓ ని అడ్డం పెట్టుకొని చేసిన భూ దందా అంత కూడా చీటింగ్ ఏ అని తెలిపినట్లు సమాచారం. రెవిన్యూ అధికారులకు అలాగే మున్సిపల్ అధికారులకు తెలియకుండానే వేరే ఇంటి నెంబర్లను వారి నంబర్లు గా వేసుకొని వాటిని దక్కించుకుని ప్రయత్నం చేశారు.అది పూర్తిగా కూడా ఇరిగేషన్ శాఖకు సంబందించిన భూమి అని ఇరిగేషన్ శాఖ అధికారులు ఇప్పటికే స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ కు వివరించారు. నివేదికను అందించారు. అయితే అదనపు కలెక్టర్ శ్రీనివాస్ సంబంధిత అధికారులు సమగ్రమైన నివేదికతో సోమవారం కలెక్టర్ ముందు కు హాజరు కావాలని కోరినట్లు తెలుస్తుంది.

ఆగ్రహం వ్యక్తం చేసిన జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ జర్నలిస్టులు

నల్లగొండ లో భూ ఆక్రమణకు పాల్పడిన జర్నలిస్టులు వారి స్వార్థం ప్రయోజనాల కోసం కోట్ల రూపాయల భూములకు దక్కించుకునే కుట్ర చేసి జర్నలిస్టులకు మాయని మచ్చ తెచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వారిని వదిలిపెట్టకుండా చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని, వారి అక్రిడేషన్ కార్డులను రద్దు చేయాలని కలెక్టర్ ను కోరుతున్నారు.

వక్ఫ్‌బోర్డు భూమిని కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు

- తెలంగాణ రాష్ట్ర వక్ఫ్‌బోర్డు సీఈఓ ఖాజా మొయినొద్దీన్

నవతెలంగాణ-భువనగిరిరూరల్

వక్ఫ్‌బోర్డు భూమిని కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలంగాణ రాష్ట్ర వక్ఫ్‌బోర్డు సీఈఓ ఖాజా మెయినొద్దీన్ అన్నారు. శనివారం పట్టణంలోని పాషాహి ఆశురానా పీర్ల కొట్టానికి చెందిన వక్ఫ్ భూమి భారత్ టాకీస్ ఎదురుగ గల 963 సర్వేనెంబర్ లో ఎకరం 18గుంటల వక్ఫ్ వాళ్ళు వెళ్లి జేసీబీ లతో పనులు చేయిస్తున్నారు. వక్ఫ్ ప్రొటెక్షన్ కమిటీ జిల్లా అధ్యక్షులు ఎండి.ఇంతియాజ్, కమిటీ సభ్యులతో పాటు 28వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ ఖైరం కొండ వెంకటేష్ లకు వక్ఫ్ భూమి లో అక్రమ నిర్మాణాలు జరుగు తున్నాయని వక్ఫ్ బోర్డు అధికారులకు సమాచారం ఇచ్చారు. వెంటనే పనులు జరిగే ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సీఈఓ వక్ఫ్ బోర్డ్ ఖాజా ఖాజా మొయినొద్దీన్ మాట్లాడుతూతాము ఎవరికీ భువనగిరి లో గల 963సర్వే నెంబర్ లో పట్టాలు ఎవ్వరికి మంజూరు చేయలేదన్నారు. ఒకవేళ వాళ్ళు అక్రమంగా పట్టాలు పొందుతే వాటిని అక్రమ పట్టాల కింద రద్దు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ పట్టణంలోని 35 వార్డుల్లో ఉన్న ముస్లిం మైనార్టీలకు ఒక్క రూపాయి తీసుకోకుండా వక్ఫ్ బోర్డు స్థలాన్ని కేటాయించాలని కోరారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి బాధితులకు న్యాయం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో ఎండి.బురాన్, ఎండి.సైఫ్, ఎండి.సిరాజ్, ఎండి. సల్మాన్,సయ్యద్ సల్మాన్ షాహిదా యూసుఫ్ బి పాల్గొన్నారు.



నైతిక విలువలతోనే జీవన నైపుణ్యాలు

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని తేజ విద్యాలయంలో జీవన నైపుణ్యాల మెరుగులో నైతిక విలువల పాత్ర అనే అంశం మీద విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బెంగుళూరులోని ఇస్కాన్ ప్రచారకులు నవీన్‌కుమార్, సమీర్‌లు , తేజ అకాడమిక్ సలహాదారు పోతుగంటి నాగేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ మంత్రుప్రగడ వేణుగోపాలరావు మాట్లాడారు.పాఠశాల విద్యలో విద్యార్థులు జీవన నైపుణ్యాలు పెంచుకోవాలి అని, నైతిక విలువలతో కూడిన విద్య జీవన నైపుణ్యాలను మరింత అలవర్చుకోవాలని పేర్కొన్నారు. ప్రచారక్ సమీర్ మాట్లాడుతు పాఠశాల విద్యలో పిల్లల ఆలోచనా విధానం సత్ప్రవర్తనతో కూడి ఉంటే మరింతగా జీవన నైపుణ్యాలు అలవడతాయని పేర్కొన్నారు. అనంతరం ఇటీవల రాష్ట్ర , జాతీయ స్థాయిలో బహుమతులు గెలుచుకున్న విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

' అభ్యాస్'లో ఫ్యాన్సీ డ్రెస్‌కాంపిటీషన్

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్:

పట్టణంలోని అభ్యాస్ ప్రైమరీ పాఠశాలలో శనివారం విద్యార్థులకు ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు చాలా ఉత్సాహంతో వివిధ వేషధారణలతో పాల్గొని పలువుర్ని అలరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ వంగాల నిరంజన్‌రెడ్డి, వంగాల పుష్పలత, ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి, అనిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవాలి'

నవతెలంగాణ-కోదాడరూరల్



ప్రస్తుత రోజులలో ప్రతి ఒక్కరూ చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవాలని సిరి ఫౌండేషన్ చైర్మెన్ మొలుగూరి గోపి కోరారు. శనివారం మండల పరిధిలోని చిమిర్యాల గ్రామంలో సిరిఫౌండేషన్ ఆధ్వర్యంలో చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి 2023 సంవత్సరాన్ని అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించిందన్నారు.1960 హరితవిప్లవం తర్వాత భారతదేశంలో చిధాన్యాల సాగు, వినియోగం క్షీణించిందని తెలిపారు.ప్రతి ఒక్కరూ తమకున్న కొద్దిపాటి భూములలో చిరుధాన్యాల సాగు చేపట్టాలని కోరారు. చిరుధాన్యాలైన రాగులు, కొర్రలు,అండుకొర్రలు, అరికలు, సామలు, జొన్నలు, సజ్జలు, తదితర పంటల సాగులో మెలకువలు, యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు.అనంతరం నిర్వహించిన చిరుధాన్యాల ప్రదర్శన ఆకట్టుకున్నది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండ శైలజ, రైతులు శ్రీనివాసరావు, రామనాథం, సతీష్, శివారెడ్డి, లియాఖత్, వెంకటరమణ, కాశమ్మ కేశవయ్య, నాగుల్‌మీరా పాల్గొన్నారు.

'విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యాలు పెంచాలి'

నవతెలంగాణ-నూతనకల్

ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులలో కనీస అభ్యసన సామర్థ్యాలను పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంపీడీవో ఇందిరా ఉపాధ్యాయులకు సూచించారు శనివారం మండల పరిధిలోని తాళ్ల సింగారం ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయులు తరగతి గదిలో బోధించిన పాఠ్యాంశాలను తల్లిదండ్రులు తమ ఇంటి వద్ద మరోసారి అభ్యాసనం చేయించాలని వారికి ఇచ్చిన ఇంటి పని ని రాతపూర్వకమైన నోట్స్ లను రా పిచ్చి చదివించే బాధ్యతను తల్లిదండ్రులు చేపట్టినప్పుడే విద్యార్థి లో అభ్యసన సామర్థ్యాలు పెంపొందుతాయని అన్నారు, అనంతరం తరగతుల వారీగా కనీస సామర్థ్యాలు ఎలా నేర్చుకుంటున్నారో పరిశీలించడం జరిగింది మధ్యాహ్నం భోజనమును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యా యుడు శనిగల యాదగిరి పాఠశాల సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు కాంప్లెక్స్ సి ఆర్ పి .టి .వీరస్వామి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

